# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్తుకు నిదర్శనం

తెలుగు దినపత్రిక

ASN NEWS

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

ఎడిటర్ : చిల్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 81 గురువారం, ఏప్రిల్ 23, 2026, పేజీలు - 12 వెల : 1 /-


## దావోస్, గ్లోబల్ సమ్మిట్ పెట్టుబడులపై ఆరా

- ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు భూ కేటాయింపులు
- ప్రముఖ కంపెనీలకు తొలి వెడతలో భూములు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచన



**హైదరాబాద్,ఏప్రిల్ 22 :** ఎంఓయూలు కుదుర్చుకున్న కంపెనీలకు వివిధ ప్రాంతాల్లో కేటాయించాల్సిన భూములకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కంపెనీలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పలు కంపెనీలతో జరిగిన ఎంఓయూ లు, పురోగతిపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి చర్చించారు. వివిధ రంగాలలో మిగతా2లో...

## ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు

- వివరణ కోరిన కేంద్ర ఎన్నికల సంఘం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 22 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి 'టెర్రరిస్టు' అంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలను ఎన్నికల కమిషన్ తీవ్రంగా పరిగణించింది. 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసు పంపింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా ఉన్నందున ఆయనపై చర్య తీసుకోవాలని, మిగతా2లో...

## కాళేశ్వరం కథ ముగియలేదు

● సిబిఐ విచారణకు తీర్పు అడ్డంకి కాదు ● బిఆర్ఎస్ నేతల సంబరాలు ఎందుకో..? ● మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,ఏప్రిల్ 22 :** కాళేశ్వరంపై తెలంగాణ హైకోర్టు క్లీన్ చిట్ ఇవ్వలేదని.. బీఆర్ఎస్ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదన్నారు. హైకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేశాక భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. పలువురికి నోటీసులు ఇవ్వలేదని మాత్రమే హైకోర్టు చెప్పిందని వివరించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుబట్టలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ కమిషన్ విచారణ చేసి ఇచ్చిన నివేదికను కూడా హైకోర్టు మిగతా2లో...



## నేడు రెండు రాష్ట్రాల్లో పోలింగ్

- 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు
- పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం
- బెంగాల్లో 152 స్థానాలకు తొలి విడత పోలింగ్ ఏర్పాట్లు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 22 :** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. అలాగే బెంగాల్లో తొలిదశ పోలింగ్ జరుగనుంది. ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం పటిష్ట ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది సరంజామాతో తమకు అప్పగించిన కేంద్రాలకు చేరుకున్నారు. తమిళనాట మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో గురువారం పోలింగ్ జరగనుంది. అధికారిక గణాంకాల ప్రకారం 5.73 కోట్ల మిగతా2లో...

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు



- పీసీ ఘోష్ కమిషన్ కాదు.. ముమ్మాటికీ పీసీసీ నివేదిక
- రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పనిచేయండి
- హైకోర్టు తీర్పుపై మీడియాతో కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్ 22 :** కూలింది.. కాళేశ్వరం కాదని, కాంగ్రెస్ చేసిన కుట్రలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం మిగతా2లో...

## కేసీఆర్, హరీశ్‌రావులకు ఊరట

- ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలొద్దు
- సీబిఐ దర్యాప్తు కూడా చేయొద్దు
- కాళేశ్వరంపై హైకోర్టు కీలక తీర్పు



**హైదరాబాద్,ఏప్రిల్ 22 :** కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ నివేదిక చెల్లదని హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావుపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని తేల్చి చెప్పింది. అలాగే ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్‌కే జోషి వేర్వేరుగా దాఖలు చేసిన వ్యాజ్యాలను కలిపి ఉమ్మడిగా తీర్పు వెలువరించింది. పిటిషనర్లపై కమిషన్ నివేదిక ఆధారంగా మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్ష బీభత్సం

- ములుగు, నంద్యాల జిల్లాల్లో భారీ వర్షం



**హైదరాబాద్,ఏప్రిల్ 22 :**తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు , వడగళ్ల వాన తీవ్ర బీభత్సాన్ని సృష్టించాయి. ముఖ్యంగా తెలంగాణలోని ములుగు, ఏపీలోని నంద్యాల జిల్లాలో కురిసిన వానకు సామాన్య ప్రజలతో పాటు రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఈదురు గాలులతో మిగతా2లో...

## రెండు రాష్ట్రాల్లో భారీగా నగదు, మద్యం, నగలు పట్టివేత

- దాదాపు వేయికోట్ల విలువుంటుందని ఇసి వెల్లడి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 22 :** ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ధనం, మద్యం, ఉచితాలతో ఓటర్లను ప్రలోభపెడుతుండటం సర్వసాధారణంగా మారింది. ఇలాంటి ప్రలోభాలపై ఈసీ దేగకన్ను వేస్తుంటుంది. తాజాగా తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉద్దేశించిన రూ.1,000 కోట్లకు పైగా విలువచేసే నగదు, మద్యం, డ్రగ్స్, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మిగతా2లో...



## ఆరుగురు ఐపిఎస్‌లకు డిజి హోదా

**హైదరాబాద్,22:** తెలంగాణలో పని చేస్తున్న ఆరుగురు సీనియర్ ఐపీ ఎస్ అధికారులకు డీజీ హోదా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి రామకృష్ణరావు ఒక ప్రకటనను విడుదల చేశారు. 1995 ఐపీ ఎస్ బ్యాచ్‌కు చెంది న మహేశ్ భగవత్, స్వాతి లక్రా, వీవీ శ్రీనివాసరావు,1996 బ్యాచ్ కు చెందిన చారుసిన్హా, అనిల్‌కుమార్, సజ్జనార్‌కు డైరెక్టర్ జనరల్ పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## 'ఓటుకు నోటు'ను క్రిమినల్ కేసుగా పరిగణించొద్దు

- సుప్రీంను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఎన్నికల చట్టాల ప్రకారం విచారించాలని విన్నపం
- తదుపరి విచారణ 2 వారాలకు వాయిదా



**హైదరాబాద్,ఏప్రిల్ 22 :** ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకున్నది. ఈ కేసును క్రిమినల్ కేసుగా పరిగణించవద్దని ప్రధాన నిందితుడైన సీఎం రేవంత్‌రెడ్డి తరఫు న్యాయవాదులు మంగళవారం సుప్రీంకోర్టును కోరారు. ఓటుకు నోటు కేసును అవినీతి నిరోధక చట్టం కింద కాకుండా ఎన్నికల చట్టాల కింద విచారించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో రేవంత్‌రెడ్డి పిటిషన్‌తోపాటు ఇదే కేసులో తన పేరును తొలగించాలని కోరుతూ మరో నిందితుడు సండ్ర వెంకటవీరయ్య దాఖలు చేసిన పిటిషన్‌పై రెండు వారాల తర్వాత విచారణ మిగతా2లో...

## ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్

- డిపోలకే పరిమితం అయిన బస్సులు
- డిపోల ముందు ధర్నాలతో కార్మికుల నిరసన
- నగరంలో అద్దె బస్సులను ఫ్రగీ తిప్పిన ప్రభుత్వం
- చాన్నాళ్లకు ఆటోలు, క్యాబ్‌లకు పెరిగిన గిరాకీ
- కరీంనగర్‌లో లారీని ఢీకొట్టిన అద్దె బస్సు
- నగరంలో మెట్రో సర్వీసులను పొడగించిన సర్కార్
- కార్మికుల సమస్యలపై సానుకూలంగా ఉన్నాట్లు ఎండి వెల్లడి



**హైదరాబాద్,22 :** చాలాలకాలం తరవాత ఆర్టీసీ బస్సులు సేదదీరుతున్నాయి. సమ్మె కారణంగా అన్ని బస్సులు ఆయా డిపోలకే పరిమితం అయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా మిగతా2లో...

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టు అంశంలో జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ సర్కార్ రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పని చేయాలని హితవు పలికారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, ముమ్మాటికీ పీసీసీ నివేదిక అని మేము ముందు నుంచి చెబుతుంది ఇవాళ అక్షరాల నిజమని తేలిపోయిందన్నారు.. కేసీఆర్‌పై దుష్ప్రచారం చేసిన వారి చెంప చెళ్లుమనించే విధంగా హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఇవాళ గెలిచింది.. తెలంగాణ ప్రజలు, రైతులు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కృషి చేసిన ఇంజినీర్లు. మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసింది. ఇవాళ తెలంగాణలో పారుతున్న ప్రతినీటి బొట్టు కేసీఆర్ కృషే. భూమిపై గోదావరి పారినన్ని రోజులూ కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరిపివేయలేరు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, పీసీసీ నివేదిక అని నేను అప్పుడే చెప్పాను. హైకోర్టు తీర్పుతో అందరికీ ఇవాళ జ్ఞానోదయం కలిగి ఉంటుంది. కాళేశ్వరం కచ్చితంగా తెలంగాణకు వరప్రదాయని. రూ.94వేల కోట్లు ఖర్చు అయితే.. రూ.లక్ష కోట్లు అని దుష్ప్రచారం చేశారు. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజీ కాదు.. మూడు బ్యారేజీలు. మేడిగడ్డపై చేసిన ఖర్చు రూ.3,800 కోట్లు మాత్రమే. కాంగ్రెస్ కుట్రల వల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని మరోసారి చెబుతున్నా. రాష్ట్రంలో చెక్‌డ్యామ్‌లను బాంబులు పెట్టి పేలుస్తున్నారు. ఈ విషయంలో కేంద్రం ఏం చేస్తోంది? మేడిగడ్డలో ఏం జరిగిందో విశ్రాంత జడ్జితో మళ్లీ విచారణ జరిపించాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టు తీర్పు ఒక గట్టి 'చెంపపెట్టు' అని కేటీఆర్ అభివర్ణించారు. భారత రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా దేశంలోని గౌరవ న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవని ఈ తీర్పుతో మరోసారి రుజువైందని కేటీఆర్ పేర్కొన్నారు. రెండున్నరేళ్లుగా కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ముక్కు నేలకు రాసి, రాష్ట్రంలోని అన్నదాతలకు క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మేడిగడ్డ బ్యారేజీలో స్వల్పంగా దెబ్బతిన్న రెండు పిల్లర్లను రిపేర్ చేసి, రాష్ట్రంలోని లక్షలాది మంది రైతుల సాగునీటి కష్టాలు తీర్చాలని సూచించారు. రాజకీయ క్రీడ కంటే రైతుల ప్రయోజనాలే ముఖ్యమని కేటీఆర్ హితవు పలికారు.గోదావరి జలాలను పక్కరాష్ట్రానికి దోచిపెట్టి, తెలంగాణలో వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే కుతంత్రాలను ఇంకా కొనసాగించాలని చూస్తే రేవంత్ సర్కారుకు రైతుల చేతిలోవాతలు తప్పవని కేటీఆర్ హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్న ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగంగా క్షమాపణ చెప్పాల్సిందిగా ఆదేశించాలని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఈసీకి బుధవారం ఉదయం ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఖర్గే వివరణ కోరుతూ ఎన్నికల కమిషన్ నోటీసు ఇచ్చింది. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించడమేనని బీజేపీ ప్రతినిధుల బృందంలోని నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈసీకి ఫిర్యాదు చేశారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడంతో పాటు భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 175 కింద నేరమవుతుందని, పరువునష్టం కేసు వేసేందుకు అవసరమైన ప్రాథమిక సాక్ష్యంగా ఆయన వ్యాఖ్యలు నిలుస్తాయని ఈసీ దృష్టికి తెచ్చారు. అన్నాడీఎంకే, బీజేపీ పొత్తుపై ఖర్గే తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ, ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందని ప్రశ్నించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని విమర్శించారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించడంతో ఆయన తిరిగి వివరణ ఇచ్చారు. మోదీని తాను ఎప్పుడూ ఉగ్రవాది అని అనలేదని, ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు. మీడియాతో కిరణ్ రిజిజు మాట్లాడుతూ, ఈసీఐని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కలిసినట్టు చెప్పారు. ఎంతో బాధ, ఆగ్రహంతో తాము ఇక్కడకు వచ్చామన్నారు. ప్రధానమంత్రి మోదీని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అవమానించిన తీరే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. దీనికి ముందు, ఖర్గే వ్యాఖ్యల వివాదంపై ఎన్నికల కమిషన్‌కు బీజేపీ ఒక లేఖ రాసింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం కిందకు వస్తుందని పేర్కొంది.

# నేడు రెండు రాష్ట్రాల్లో పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 4,023 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని తేల్చుకోనున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ జరుగుతుండటంతో.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. మొత్తం 1.40 లక్షల మంది పోలీసులు ఎన్నికల విధుల్లో ఉన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ఇప్పటికే తరలించారు. సమస్యాత్మక, అత్యంత సమాస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు భద్రత కల్పించారు. మరోసారి అధికారంలోకి రావాలని డీఎంకే నేతృత్వంలోని లౌకికవాద ప్రగతిశీల కూటమి (ఎస్‌పీఏ), ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రతిపక్ష ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ముమ్మర ప్రయత్నాలు చేశాయి. ఓటర్లను ఆకట్టుకునేలా పథకాలు ప్రకటించాయి. కొత్తగా సినీన టుడు విజయ్ టివికె పార్టీ కూడా అదృష్టాన్ని పరీక్షిం చుకోబోతోంది. దక్షిణాసియాలోనే తమిళనాడు రాష్ట్రాన్ని ఓ ఆదర్శ రాష్ట్రంగా తీర్చుదిద్దుతాని ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ హామీ ఇవ్వగా.. తొలిసారి ఓటు వేస్తున్న ఓటర్లు ఓ తప్పుడు వ్యక్తిని ఎంచుకోవద్దని ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి విజ్ఞప్తి చేశారు. తాజా ఎన్నికల్లో ప్రముఖ సినీనటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ ఎలాంటి పొత్తులు లేకుండా బరిలో నిలిచింది. అన్ని స్థానాల నుంచీ అభ్యర్థులను నిలబెట్టిన ఈ పార్టీ.. తాజా ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఆ పార్టీ అధినేత విజయ్ పెరంబూర్, తిరుచురాపల్లి తూర్పు నియోజక వర్గాల నుంచి పోటీలో నిలిచారు. పశ్చిమబెంగాల్‌లో తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు గానూ తొలి విడతగా.. 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహిస్తున్నారు. అత్యంత సమస్యాత్మకమైన 8వేల పోలింగ్ కేంద్రాలను గుర్తించి.. ప్రత్యేకమైన భద్రత ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల పరిధిలో కేంద్ర బలగాలను మోహరించారు. అధికారిక సమాచారం ప్రకారం.. తొలి విడతలో సుమారు 3.60 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1.84 కోట్ల మంది పురుషులు, 1.75 కోట్ల మంది మహిళలు, 465 మంది ఇతరులు ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఆ సమయానికి క్యూ లైన్లలో ఉన్న వారిని ఓటు వేసేందుకు అనుమతించనున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కారణంగా రాష్ట్రంలో ఓట్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 6.77 కోట్లకు తగ్గింది. 2021 నాటి పరిస్థితులకు భిన్నంగా ఈసారి తృణమూల్, భాజపాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. విజయంపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేసినప్పటికీ.. విజయం నల్లేరు మీద నడకలా కనిపించడం లేదు.

# కేసీఆర్, హరీశ్‌రావులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

సీబీఐ దర్యాప్తుతో పాటు ఇతర చర్యలేవీ తీసుకోరాదని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చట్టబద్ధంగానే ఉన్నప్పటికీ, ఆ కమిషన్ విచారణ తీరు చట్టబద్ధంగా లేదని తేల్చింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళ్తే...పిటిషనర్లు కేసీఆర్, హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్‌కే జోషిలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గత ఏడాది జులై 31న ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దర్యాప్తు చేయరాదని హైకోర్టు గతేడాది సెప్టెంబర్ 2న మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. బుధవారం వెలువడిన తీర్పు ప్రకారం మధ్యంతర ఉత్తర్వులు తుది ఉత్తర్వుల య్యాయి. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు గురైందని చెప్పి ప్రభుత్వం జస్టిస్ ఘోష్ కమిషన్‌తో విచారణకు ఆదేశించడం చట్టబద్ధమేనని స్పష్టం చేసింది. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వానికి విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసే అధికారం ఉందని వెల్లడించింది.ఈ క్రమంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిజనిర్ధారణ మాత్రమే చేయాలనీ, ఎవరు తప్పు చేశారో చెబుతూ వాళ్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనే ధోరణిలో నివేదిక ఇవ్వడాన్ని ఆక్షేపించింది. కమిషన్ విచారణ సమయంలో సాక్షులు ఇచ్చిన సమాచారాన్ని, ఆధారాలను పరిశీలించాక ఎవరిపైన అయినా అభియోగాలు ఉన్నాయని భావిస్తే.. సదరు సాక్షికి ఆ వివరాలు, అభియోగాలు తెలియజేసి వివరణ తీసుకోవాలన్న కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్‌లోని సెక్షన్ 8(బి), 8(సి) సెక్షన్ల నిబంధనలను అమలు చేయలేదని తప్పుపట్టింది.కమిషన్ ఈ ఏడాది జులై 31న ఇచ్చిన రిపోర్టుతో సంబంధం లేకుండా సీబీఐ దర్యాప్తునకు ఆదేశిస్తున్నామని ప్రభుత్వం చెబుతూనే రిపోర్టులోని అంశాలను సీబీఐ దర్యాప్తు కోరుతూ వెలువరించిన నోటిఫికేషన్‌లో ప్రస్తావించడాన్ని తప్పుపట్టింది. తీర్పు ప్రతి ఇప్పటి వరకు అందుబాటులోకి రాలేదు. బెంచ్‌పై చీఫ్ జస్టిస్ మూడు వ్యాఖ్యల తీర్పు సారాంశాన్ని వెలువరించారు. పిటిషన్లను పాక్షికంగా అనుమతిస్తున్నట్టు ప్రకటించారు.

**కాళేశ్వరంపై హైకోర్టు ఎవరికి క్లీన్ చిట్ ఇవ్వలేదు సీబీఐ విచారణకు కోర్టు తీర్పు అడ్డంకి కాదు : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి** కాళేశ్వరంపై హైకోర్టు ఎవరికి క్లీన్ చిట్ ఇవ్వలేదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. "జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కొట్టేయాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. కానీ జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటును కోర్టు తప్పుబట్టలేదు. కమిషన్ నియామకాన్ని పూర్తిగా సమర్థించింది. జ్యుడీషియల్ కమిషన్ విచారణ నివేదికలో కొందరు బాధ్యులపై చేసిన నిర్ధారణలపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. బుధవారం వెలువడిన హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదు" అని ఉత్తమ్ పేర్కొన్నారు. హైకోర్టు పూర్తి తీర్పును పరిశీలించిన తరువాత తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.



# కాళేశ్వరం కథ ముగియలేదు

(మొదటి పేజీ తరువాయి)

తప్పుపట్టలేదన్నారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్ట్ కూలిపోయిందని.. లక్ష కోట్లు వృథా చేశారని టీపీసీసీ చీఫ్ మండిపడ్డారు. కమీషన్ల కక్కుర్తి వల్లే కాళేశ్వరం కూలిందని ఆరోపించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని, ఏటీఎంలా మారిందని అమిత్ షా, నడ్డా చేసిన వ్యాఖ్యలు వాస్తవం కాదా కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టు చెప్పిన కొన్ని అంశాలను చూసి సంబరాలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్‌పై మహేశ్ గౌడ్ మండిపడ్డారు. పీసీ గోష్ రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న ఎన్‌డీఎస్‌ఏ కూడా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. కాళేశ్వరంలో నిర్మాణ లోపాలు ఉన్నాయని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని తెలిపారు. హైకోర్టు ఎక్కడా కూడా బీఆర్ఎస్ అవినీతికి పాల్పడలేదని చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిందన్నారు. ఆలస్యమైనా దోషులు జైలుకు వెళ్లక తప్పదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# రెండు రాష్ట్రాల్లో భారీగా నగదు, మద్యం, నగలు పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమబెంగాల్‌లో రూ.472.89 కోట్లు, తమిళనాడులో రూ.599 కోట్లు విలువచేసే నగదు, మద్యం, ఆభరణాలు, డ్రగ్స్, ఉచితాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ వెల్లడించింది. ఇందులో రూ.127.67 కోట్ల నగదు, రూ.106.3 కోట్ల విలువైన మద్యం, రూ.184.83 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు, రూ.215.19 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.437.97 కోట్ల విలువైన ఇతర ఉచితాలు ఉన్నట్టు ఈసీ తెలిపింది. తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈనెల 23న జరుగనుంది. తమిళనాడులో ఒక విడతలో పోలింగ్ జరుగనుండగా, బెంగాల్‌లో రెండు విడతలుగా జరుగునుంది. అక్కడ రెండో విడత పోలింగ్ ఈనెల 29న ఉంటుంది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలతో పాటు ఇప్పటికే పోలింగ్ పూర్తయిన అస్సాం, కేరళ, పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు మే 4న ప్రకటిస్తారు.

# 'ఓటుకు నోటు'ను క్రిమినల్ కేసుగా పరిగణించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

జరుపనున్నట్టు జస్టిస్ జేకే మహేశ్వరి నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం ప్రకటించింది. మహారాష్ట్ర నుంచి వచ్చిన ఇదేవిధమైన మరో కేసుపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించాల్సి ఉన్నదని, ఆ తీర్పు వచ్చాక అందులోని వివరాలను పరిశీలించి 'ఓటుకు నోటు' కేసును విచారిస్తామని తెలిపింది.

# తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్ష బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

కూడిన వడగళ్ల వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాల్లో భారీగా వడగళ్ల వాన కురిసింది. గాలుల ధాటికి పలు గ్రామాల్లో ఇళ్లపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. ప్రజలు భయంభ్రాంతులకు గురయ్యారు. ఏటూరునాగారం - కమలాపూర్ మార్గంలో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా, పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చేతికి వచ్చే దశలో ఉన్న మిర్చి, వరి పంటలు వడగళ్ల వానకు దెబ్బతినడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. నంద్యాల జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. గాలివాన ధాటికి వందల ఎకరాల్లో అరటి తోటలు నేలకొరిగాయి. కోతకు సిద్ధంగా ఉన్న పంట నేలపాలు కావడంతో రైతులు భారీగా నష్టపోయారు. రుద్రవరం మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆకస్మిక వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నేలకూలిన విద్యుత్ తీగలు, స్తంభాలతో అత్యంత జాగ్రత్తగా ఉండాలని.. వాటిని తాకవద్దని అధికారులు సూచించారు. పంట నష్టపోయిన రైతులు తమ వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలిపాలని, ప్రభుత్వం నుంచి అందే సాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. రాబోయే కొన్ని గంటల్లో మళ్లీ వర్ష సూచన ఉన్నందున సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు సూచించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

# ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. దీంతో బస్ డిపోల్లో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. డిపోల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. కార్మికుల సమ్మెతో పెద్దపల్లిలో 150 బస్సులు డిపోనకే పరిమితమయ్యాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. మహబూబ్‌నగర్‌లో 112 బస్సులు డిపోనకే పరిమితం కాగా.. ప్రయాణికుల కోసం 16 విద్యుత్ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆర్టీసీ అద్దె బస్సులను నడుపుతోంది. కండక్టర్ లేకుండా వీటిని తిప్పు తోంది. మరోవైపు బస్సులు లేక పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ప్రయాణికులు ఆశ్రయిస్తున్నారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా అర్ధరాత్రి నుంచే బస్సులను డిపోలకు పరిమితం చేశారు. రహదారులపై బైఠాయించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉదయం నుంచి బస్సులన్నీ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరంలో దాదాపు రోజుకు 25 లక్షల మంది ప్రజా రవాణాను వినియోగిస్తున్నారు. ఇదే అదనుగా వారు అధిక ఛార్జీలను వసూలు చేస్తున్నారు.కరీంనగర్‌లో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రైవేటు డ్రైవర్‌తో నడిపిస్తున్న అద్దె బస్సు లారీని ఢీకొట్టింది. కరీంనగర్‌లోకి కోతిరాంపూర్ బైపాస్ వద్ద బస్సు అదుపు తప్పడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా బస్సులు నడపాలని సంబంధిత ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దావోస్, గ్లోబల్ సమ్మిట్ పెట్టుబడులపై ఆరా

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడులకు సంబంధించి ఇప్పటి వరకు గ్రౌండ్ అయిన కంపెనీలు, పెండింగ్ వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఫ్యూచర్ సిటీతో పాటు వివిధ ప్రాంతాల్లో సంస్థలకు ప్రాధాన్యతల వారీగా కేటాయించాల్సిన భూ వివరాలను సీఎంకు తెలిపారు. డేటా సెంటర్లకు అవసరమైన నీటిని ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సిఎం అన్నారు. పేరున్న బ్రాండ్ సంస్థలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా ఎంఓయూలు కుదుర్చుకున్న సంస్థలు తమ కార్యకలాపాలు మొదలు పెట్టేలా చూడాలని, ఇందుకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించాలన్నారు.

# నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## కారును వేగంగా ఢీకొన్న కారు: ముగ్గురు దుర్మరణం




**నల్గొండ,ఏప్రిల్ 22 :** నల్లగొండజిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు.. బైకును ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. శాకాజిపురానికి చెందిన బాల్‌రెడ్డి, అలివేలు, పాల్వాయి గ్రామానికి చెందిన మంజుల, వెంకటమ్మ నల్గొండలో జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లారు. కార్యక్రమం ముగిసిన తర్వాత కారులో తిరుగు ప్రయాణం అయ్యారు. వద్దిరెడ్డిగూడెం సమీపంలో అతి వేగం కారణంగా కారు ప్రమాదానికి గురైంది. ఓ బైకును ఢీకొట్టి కారు అదుపుతప్పింది. ఆ వెంటనే ఓ చెట్టుకు ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న కనగల్‌కు చెందిన మధుబాబు, ధనుంజయ అక్కడికక్కడే చనిపోయారు. కారులో ఉన్న బాల్‌రెడ్డి కూడా సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. కారులో ఉన్న మరో ముగ్గురికి గాయాలు అయ్యాయి. స్థానికులు ప్రమాదం గురించిన సమాచారాన్ని పోలీసులకు అందించారు. పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
గురువారం , ఏప్రిల్ 23 , 2026


## జోరుగా హుషారుగా అధికారుల అండదండలతో

# మైనింగ్ మాఫియా


- ఇటుకబట్టి దళారికి అండగా ప్రభుత్వ ఉద్యోగులులి
- ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తారా....!!!
- దళారి వ్యవస్థకు కొమ్ముకాస్తారా
- దళారి వ్యవస్థ రక్షణ కవచంల ప్రభుత్వ ఉద్యోగులు
- కంచె చేను మేసేలా అధికారుల పనితీరు
- ప్రభుత్వం నుండి జీతం తీసుకున్న పని చేయలేని అసమర్ధత ఉద్యోగులు
- సంబంధిత శాఖలలో చలనం లేని ఉన్నతాధికారులు మండల స్థాయి అధికారులు
- కార్యాలయాలకే పరిమితం ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోలేని ప్రభుత్వ ఉద్యోగులు
- దళారులకు వ్యవస్థకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు అసమర్ధత ప్రభుత్వ ఉద్యోగులు ఇటుకబట్టి దళారులకు అధికారులు దాసోహం
- దళారి ఇష్టారాజ్యం అక్రమాలకు ఆజ్యం పోస్తున్న అధికారులు
- అనుమతి లేని ఇటుక బట్టి కి విద్యుత్ సరఫరా
- గ్రామపంచాయతీ అనుమతి లేకుండానే ఇటుక బట్టి
- ఇటుక బట్టి దళారికి అధికారులు దాసోహం అయ్యారా
- ముడుపులు అందాయని ముక్కున వేలు వేసుకున్నారా
- అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టి పై కన్నెత్తి చూడండి!
- అక్రమ ఇటుక బట్టి పై అధికారుల ఉక్కుపాదం ఎక్కడ
- నిద్ర వ్యవస్థలో మైనింగ్ విద్యుత్ కార్మిక రెవెన్యూ అటవీశాఖ పర్యావరణ శాఖ
- ఇటుక బట్టి అక్రమాలపై స్పందించని ఉన్నతాధికారులు: హైవే కొల్ల గొట్టి!













దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య

దేవరకొండ మండలం నుంచి ఎటువంటి నిబంధనలు లేకుండా నిబంధనల ప్రకారం పలు శాఖల అనుమతుల మేరకు నిర్వహించాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధం గా ఇటుక బట్టి నిర్వహిస్తూన్నారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటు కాబట్టి నిర్వహించాలంటే ముందుగా గ్రామపంచాయతీ భూగర్భగనుల శాఖ కాలుష్య నియంత్రణ కార్మికశాఖ, రెవెన్యూ విద్యు త్ అటవీశాఖ అధికారుల వద్ద నుండి అనుమతులు పొందాలి. ప్రజల నివాస ప్రాంతానికి ఒక కిలోమీటర్ దూరంలో ఇటుక బట్టీలు ఏర్పాటు చేయాలి. ఇవేమీ పాటించకుండా రాజకీయ నాయకులు అండదండలతో పంచాయతీ సెక్రెటరీ ప్రభుత్వ పరంగా ఇచ్చిన నోటీసులను లెక్కచేయకుండా ఇష్టానుసారంగా ఇటుక పట్టిన నిర్వహిస్తున్న వారిపై అధికారులు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యమైన విషయం.

### అనుమతులేని ఇటుక బట్టి విద్యుత్ సరఫరా

ఇది ఇలా ఉండగా గత ఆరు నెలల క్రితం విద్యుత్ శాఖ నుండి ఎటువంటి నిబంధనలు పాటించకుండా గ్రామ పంచాయితీ నుండి అనుమతి పత్రం లేకుండానే విద్యుత్ శాఖ వారు ఆ ఇటుక బట్టి నిర్వహించే నిర్వాహకులకు మీటర్ ను ఇవ్వడం గమనార్హం. ఇదే విషయమై విద్యుత్ ఏఈని వివరణ కోరగా తనకు ఈ విషయం తెలియదని తాను ఇన్చార్జ్ ఉన్నానని ఈ విషయంపై పూర్తి కోణంలో దర్యాప్తు చేపడుతామని చెప్పడం హాస్యాస్పదం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ అనుమతులు పొందిన వారికి విద్యుత్ మీటర్లు అందించాల్సిన అధికారులు ఇటుక బట్టి దళారు లు ఇచ్చే తాయిలాలకు దాసోహం అయ్యారా లేక ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిరా అనేది ప్రశ్నార్థకం.....

### రెవెన్యూ అధికారుల అసమర్ధత పనితీరు

దేవరకొండ నియోజకవర్గం లో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటు కాబట్టి విషయమై పలుమార్లు రెవెన్యూ అధికారులకు చరవాణి ద్వారా సంప్రదించిన వారు సకాలంలో స్పందించక పోవడంతోపాటు స్పందించిన తదుపరి విషయం తెలపగా తమకు ఈ యొక్క పని ఏం లేదని మండలంలో చాలా రకాల పనులు ఉన్నాయని ప్రత్యేకంగా ఇటుక బట్టీలపై దృష్టి సారించలేమని సంబంధిత రెవెన్యూ అధికారి తెలపడం హాస్యాస్పదం. ఇదే విషయమై రెవెన్యూ అధికారి అయిన రెవిన్యూ ఇన్స్పెక్టర్కు గత మూడు రోజులుగా చరవాణి ద్వారా సంప్రదించిన వారు స్పందించకపోవడం అదేవిధంగా ఎటువంటి సమాచారం అందించకపోవడం పట్ల విధుల పట్ల వాళ్లకున్న నిబద్ధత...

### నిద్ర వ్యవస్థలో కార్మిక శాఖ అధికారులు

అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టి విషయమై కార్మిక శాఖ అధికారి లకు విషయం తెలుపగా ఇటుక బట్టి నిర్వహించే నిర్వాహకులు తమ వద్ద ఎటువంటి అనుమతులు తీసుకోలేదని ఆ ఇటుక బట్టిలో పనిచేసే దినసరి కూలీలకు భద్రత పరమైన సూచనలు సలహాలతో పాటు వారికి హక్కుగా భావించే కార్మిక శాఖ కార్డును కూడా ను తీసుకోలేదని అధికారి తెలిపారు. ఈ విషయమై దిక్కబట్టి నిర్వాహకులపై సమగ్ర విచారణ జరుగుతాయని ఇలాంటి వారిపై ఉపేక్షించేది లేదని తెలిపిన అధికారి వివరణ కోరి రెండు రోజులు గడుస్తున్న అక్రమ ఇటుక బట్టి నిర్వాహకు లపై ఎటువంటి ప్రభుత్వపరమైన చర్యలు తీసుకోలేదు. ఇలాంటి అసమర్థత ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం కోసం ప్రజల శ్రేయస్సు కోసం పని చేయాల్సిన ప్రభుత్వ అధికారులే దళారులకు అక్రమార్కులకు దాసోహం అవుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఆర్టీసీ స్ట్రైక్ లో బస్సులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

**--ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**



**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఆర్టీసీ స్ట్రైక్ కారణంగా జిల్లా ఆర్టిసి కార్మికుల కు ముఖ్య గమనిక..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ఆర్టీసీ స్ట్రైక్ లో భాగంగా కొల్లాపూర్ లో ఒకటి మరియు కల్వకుర్తిలో ఒకటి ఆర్టీసీ బస్సులను ఆటంకం కలిగించినందుకు గాను ఆర్టీసీ కార్మికుల మీద కేసులు పెట్టడం జరిగింది కావున ఎవరైనా ఇతర ప్రైవేట్ ఆర్టీసీ కండక్టర్లు గాని డ్రైవర్లు గాని ఆర్టీసీ విధులలో చేరితే వారికి ఎవరైనా ఆర్టీసీ కార్మికులు ఆటంకం కలిగించినచో వారి మీద కఠినంగా చర్యలు తీసుకొనబడునని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తెలిపారు,

# భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది. రోడ్లు ధ్వంసమవ్వడంతో పాటు పలు ఇళ్ల గోడలు కూలిపోయాయి. కౌన్సిలర్ శ్రీకన్యా సేవ్యా నాయక్



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య**
మండలంలో కురిసిన భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది. రోడ్లు ధ్వంసమవ్వడంతో పాటు పలు ఇళ్ల గోడలు కూలిపోయాయి. విషయం తెలుసుకున్న 5వ వార్డు కౌన్సిలర్ శ్రీకన్యా సేవ్యా నాయక్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ పరిస్థితిని స్వయంగా పరిశీలించి, వెంటనే క్లీనింగ్ పనులు చేపట్టించారు. వర్ష బాధితులకు అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. సాయంత్రం ఒక్కసారిగా వర్షం పెద్దగా పడింది. గోడలు కూలిపోయాయి. కౌన్సిలర్ గారు వెంటనే వచ్చి సహాయం చేశారు

# జనగామ కవులు కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో 'అబ్దుల్ నబీ సాబ్ స్మారక అవార్డు' ప్రకటన -- ఈ ఏడాది అవార్డు గ్రహీత మంగళంపల్లి రాజు.



**జనగామ జిల్లా:** జనగామ జిల్లాలోని ప్రముఖ కవులు , కళాకారులు కలిసి ఏర్పాటు చేసిన కవులు కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఇచ్చే ప్రతిష్టాత్మక 'అబ్దుల్ నబీ సాబ్ స్మారక అవార్డు' ను ఈ ఏడాది యువ నాయకుడు, సామాజిక కార్యకర్త మంగళంపల్లి రాజుకు ప్రకటించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హైకోర్టు న్యాయవాది మహమ్మద్ సాదిక్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర్య సమరకాలంలో రజాకార్ల అరాచకాలను ఎదిరించి ప్రాణత్యాగం చేసిన మహమ్మద్ అబ్దుల్ నబీ సాబ్ త్యాగాన్ని స్మరిస్తూ, సామాజిక రంగంలో విశేష కృషి చేసిన వారికి ఈ అవార్డును ప్రదానం చేయడం జరుగుతోంది. అబ్దుల్ నబీ సాబ్ కుటుంబం తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిందని, వారి వారసత్వాన్ని గౌరవించడమే ఈ అవార్డు ముఖ్య ఉద్దేశమని సాదిక్ అలీ పేర్కొన్నారు.ఈ ఏడాది అవార్డుకు ఎంపికైన మంగళంపల్లి రాజు గారు 2007 నుండి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.2009 మలిదశ ఉద్యమంలో విద్యార్థి జేఏసీ నాయకుడిగా పోరాడి అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారు.2015లో 'సేవ్ జనగామ' ఆధ్వర్యంలో జనగామ జిల్లా సాధన కోసం నిరంతర పోరాటం చేసి, జిల్లా ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు.ప్రస్తుతం సోషల్ వాయిస్ ఫౌండేషన్ ద్వారా మద్యపాన నిషేధం, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత సమాజం మరియు బాలల హక్కుల కోసం కృషి చేస్తున్నారు. మంగళంపల్లి రాజు చేసిన సామాజిక సేవలను గుర్తించి, సాదిక్ ఫౌండేషన్ ఈ గౌరవాన్ని ఆయనకు అందజేస్తోంది. త్వరలో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డులు ఆదివారం రోజున ప్రదానం చేసినప్పటికీ ఆ రోజున మంగళంపల్లి రాజు అందుబాటులో లేనందున కవులు కళాకారుల ఐక్య వేదిక కార్యాలయంలో నిన్న కల్నల్ ఐతీ బిక్షపతి గారి చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కవులు కళాకారుల ఐక్య వేదిక అధ్యక్షులు ప్రజా గాయకుడు + కృష్ణ, ప్రధాన కార్యదర్శి పెట్లోజు సోమేశ్వర చారి, కోశాధికారి నరసింహ చారి, సభ్యులు సదానందం, సాయి, మనోజ్ కుమార్, లక్ష్మణ్, పాల్గొన్నారు..

# తెలంగాణ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ పని తీరు అభినందనీయం

**- ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన నందూరి హరీష్ గారికి అభినందనలు తెలిపిన చైర్మన్**
**- జరగబోయే అక్రిడేషన్ కమిటీ మీటింగ్లో వీడియో జర్నలిస్టులకు ప్రాతినిధ్యం**
**- ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్ట్ ల కు కొన్ని వెసులు బాట్లతో కార్డ్స్ అందజేయడం**
**- మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారు**










**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
లివీడియో జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస రెడ్డి గారు అన్నారు రెండు రోజుల క్రితం జరిగిన టివి జేఏ కార్యవర్గ ఎన్నికల్లో గెలుపొందిన ఆఫీస్ బేరర్లకు శ్రీనివాస్ రెడ్డి గారి చేతుల మీదుగా గెలుపు నియామక పత్రాలను బషీర్బాగ్ లోని దేశోద్ధారక భవన్లో అందజేశారు– లిఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆయా న్యూస్ చానల్స్ లో పనిచేస్తున్న వందలాది వీడియో జర్నలిస్టులను ఏకం చేసి 740 మంది తో దేశంలో అగ్రస్థానంలో ఉండటము మరియు టియుడబ్లుజే తర్వాత ఎక్కువ మంది ఉన్న అసోసియేషన్ గా మీరు కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడం ప్రశంసనీయమన్నారు వీడియో జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని కే శ్రీనివాస్ రెడ్డి గారు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా అక్రిడేషన్ కమిటీలో 23 వ తారీకు జరగబోయే మీటింగ్ కి వీడియో జర్నలిస్టుల తరఫున ఒకరికి ప్రాతనిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తున్నామని వారి ఎక్స్పీరియన్స్ లెటర్స్ తో పాటు మరికొన్ని వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచాలని తద్వారా వారికి అక్రిడేషన్ కార్డ్స్ అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# ఆకాల వర్షంతో వరి పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**







**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య**
అకాల వర్షంతో వరి పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కొండమల్లెపల్లి మండలం చెన్నారం గ్రామ ంలో అకాల వర్షంతో వరి పంట ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రైతులకు నష్ట పరిహారం అందించాలని ఆయన కోరారు. నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు అందించాలని ఆయన కోరారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. రైతులకు బిఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,రైతులు తదితరులు ఉన్నారు.

# పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఆశయాలు చిరస్మరణీయం: బీఆర్ఎస్ నాయకులు

**- శంకర్‌పల్లి, కొత్తపల్లిలో 26వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.. పెద్దఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు**







**శంకర్‌పల్లి ఏప్రిల్ 22 భవిషత్ ప్రజా పాలన ప్రతినిధి/ చేవెళ్ల నియోజకవర్గం :** మాజీ హోంమంత్రి, తెలంగాణ టైగర్ స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి గారి 26వ వర్ధంతి సందర్భంగా శంకర్‌పల్లి పట్టణంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. శంకర్‌పల్లి ఎక్స్ రోడ్‌లోని ఇంద్రన్న విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇంద్రారెడ్డి తెలంగాణ ప్రజల కోసం చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బద్దం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఇంద్రన్న ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు డి గోవర్ధన్ రెడ్డి, ఎం చిన్న నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చి రెడ్డి, అడ్వకేట్ ఉపేందర్ రెడ్డి, వాసుదేవ్ కన్నా, శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు బి శ్రీధర్, వెంకట్ రెడ్డి, యాదగిరి, మన్నె శ్రీకాంత్ ముదిరాజ్, లక్ష్మీనరసింహ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు ఉషాకిరణ్ విజయ్, బానూరి కృష్ణతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అదే విధంగా కొత్తపల్లి గ్రామంలో కూడా ఇంద్రారెడ్డి గారి వర్ధంతి సందర్భంగా మండల నాయకులు, గ్రామస్తులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన ప్రజా సేవలను స్మరించుకున్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల కళాశాల ప్రిన్సిపాల్ డా హరిప్రియా








**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి**

తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో మరమ్మతులకు ముందు శిథిలావస్థలో ఉన్న టేబుళ్లు, కుర్చీలు. సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా మరమ్మతులు చేపట్టము కంప్యూటర్ ల్యాబ్‌లో మరమ్మతులు ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా కళాశాల కంప్యూటర్ ల్యాబ్‌లో ఫర్నిచర్ మరమ్మతులను పరిశీలిస్తున్న అధ్యాపక బృందం. చిత్రంలో ప్రిన్సిపాల్ ఎకో క్లబ్, ఫర్నిచర్ కమిటీ సభ్యులు. కళాశాలలో మరమ్మతు అవసరమైన ఫర్నిచర్‌ను పరిశీలిస్తున్న సిబ్బంది. విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో ధరిత్రీ దినోత్సవం, ఫర్నిచర్ మరమ్మతులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల (20/04/2026 నుండి 26/04/2026) లో భాగంగా బుధవారం తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు పర్యావరణ పరిరక్షణ, భూమిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థినుల సౌకర్యార్థం కళాశాలలో శిథిలావస్థకు చేరిన టేబుళ్లు, కుర్చీలు, కంప్యూటర్ ల్యాబ్ ఫర్నిచర్‌కు రిపేర్లు చేపించారు. ప్రిన్సిపల్ డా. ఎం. హరిప్రియ మాట్లాడుతూ, "ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్షేమ వారోత్సవాలను పక్కాగా అమలు చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఫర్నిచర్ మరమ్మతులు పూర్తి చేశాం" అని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, ఎకో క్లబ్ కమిటీ, ఫర్నిచర్ కమిటీ సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నాటు సారా సరఫరాదారు అరెస్ట్

**- కొండమల్లేపల్లిలో ఎక్సైజ్ సిబ్బంది రూట్ వాచ్‌లో 8 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు.**



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య**

నాటు సారా సరఫరాదారు అరెస్ట్ దేవరకొండ: కొండమల్లేపల్లిలో బుధవారం ఎక్సైజ్ సిబ్బంది రూట్ వాచ్‌లో 8 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. టూ-వీలర్‌పై సారా సరఫరా చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు. సీఐ శ్రీనివాస్ ఆదేశాలతో ఎస్ఐ నరసింహ బృందం ఈ దాడులు నిర్వహించింది. టూ-వీలర్‌పై సారా సరఫరా చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు. సీఐ శ్రీనివాస్ ఆదేశాలతో ఎస్ఐ నరసింహ బృందం ఈ దాడులు నిర్వహించింది. టూ-వీలర్‌పై నాటు సారా సరఫరా: 8 లీటర్లు సీజ్, ఒకరు అరెస్ట్ చేశారు. ఎక్సైజ్ శాఖ రూట్ వాచ్‌లో పట్టుబడ్డ నిందితుడు దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది బుధవారం ఉదయం కొండమల్లేపల్లి ప్రాంతంలో నిర్వహించిన రూట్ వాచ్‌లో నాటు సారా సరఫరా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. టూ-వీలర్‌పై నాటు సారా తరలిస్తున్న వ్యక్తిని అనుమానంతో ఆపి తనిఖీ చేయగా 8 లీటర్ల నాటు సారా లభించింది. వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని సారాతో పాటు సరఫరాకు ఉపయోగించిన టూ-వీలర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ నరసింహ, వీరబాబు, సిబ్బంది కుమారస్వామి, శ్రావణ్ పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లాలో నాటు సారా, నల్ల బెల్లం సారా తయారీ, సరఫరా చేసే వారిపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ మద్యం ఏరివేతకు ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు

# దేవరకొండ నియోజకవర్గంలోని వడ్త్యా తండా గ్రామ పంచాయతీలో రైతులకు శుభవార్త.



వడ్త్యా తండా గ్రామ పంచాయతీలో నూతన (ఐకేసి) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొండమల్లేపల్లి ఎమ్మార్వో చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి డిజిటల్ తూకంపై ధాన్యం బస్తాను కొలిచి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ లక్ష్మి సర్దార్ నాయక్, ఉప సర్పంచ్ జీవన్, వార్డు సభ్యులు హన్మంత్, మురళి, రాజు, జీవన్, రవి, రాంకోటి పాల్గొన్నారు. అలాగే తండా పెద్దలు లీమ్య నాయక్, బాబు, జైపాల్, బాల, మోతిలాల్ తదితరులు హాజరై రైతులకు మద్దతు తెలిపారు. సర్పంచ్ నేనావత్ లక్ష్మి సర్దార్ నాయక్ మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా రైతులు దళారుల బెడద లేకుండా ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం అమ్ముకోవచ్చు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటాం ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభంతో వడ్త్యా తండా పరిసర గ్రామాల



రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు మరియు స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

**-బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్**





**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య**

ప్రతి ఒక్కరూ పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లినీ బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఈ ప్రాంత ప్రజలు పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా మెలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలోని తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాలు





**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య**

దేవరకొండలోని తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాలు జరుగుతున్నాయి ఈ సందర్భంగా కళాశాల ఆధ్వర్యంలో "ఆరోగ్య మరియు పోషకాహార అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొడ్డుపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆలియా సూపర్‌వైజర్ సఫియా గారు, స్టాఫ్ నర్సులు స్వాతి, విద్యావతి హాజరయ్యారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, మన విద్యార్థినులకు ఆరోగ్య సంరక్షణ, సమతుల్య పోషకాహారం ప్రాముఖ్యత తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని అన్నారు ఈ కార్యక్రమంలో అతిథులు విద్యార్థినులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత నివారణ, సమతుల ఆహారం వంటి అంశాలపై విలువైన సలహాలు, సూచనలు అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియ గారి ఆధ్వర్యంలో అధ్యాపక బృందం, హెల్త్ మరియు హైజీన్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# సమాజ మార్పుకు ఉపాధ్యాయులే కీలకం




**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** కోడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాడి సుగుణ కుమారి పదవి విరమణ అభినందన సభలో పాల్గొన్న మండల విద్యాధికారి భాస్కర్ రావు మాట్లాడుతూ సామాజిక మార్పుకు ఉపాధ్యాయులే కీలక పాత్ర అని అన్నారు. పదవి విరమణ ఉద్యోగంలో చివరి భాగం అని,ఆది వయస్సుకే తప్ప మనసుకు కాదని ఆపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి అన్నారు. గాడి సుగుణకుమారి మాట్లాడుతూ నా 28 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది ఉత్తమ విద్యార్థులను తయారుచేసిన తృప్తి జీవితంలో చాలా ఆనందాన్ని సంతృప్తిని మిగిల్చిందన్నారు. విద్యార్థులు సమాజంలో సేవా తత్పరతను కలిగి ఉండాలని ఆమె కోరారు. కృష్ణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమని జీవితంలో ఉత్తమ శిష్యులకు మార్గదర్శమని అన్నారు. ఉపాధ్యాయులు రాఘవేందర్,ఖలీల్, రాజేష్,గోపాలకృష్ణ వెంకటస్వామి,కుర్మయ్య సరళ,కవిత,తదితరులు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గాడి సురేందర్ సూర్య కళ,సుధాకర్, జ్యోత్స్న, దుర్గా ప్రసాద్,జస్వంత్, మిత్రులు శిష్యులు,బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు నివేదికపై హైకోర్టు తీర్పు - కేసీఆర్, హరీశ్‌రావుకు ఊరట




**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖ లైన పిటిషన్‌లపై తెలంగాణ హైకోర్టు బుధ వారం తీర్పు వెలువరించింది. ఈ అంశంలో జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను సవాల చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన కేసీఆర్, హరీశ్‌రావుల కు న్యాయస్థానం ఊరట కల్పించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా పిటిష నర్లపై ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ఆదేశించిం ది.విచారణ చేసి నివేదిక ఇచ్చిన కమిషన్ : కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించలేదని హైకోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారే జీల నిర్మాణాల అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ కమిషన్ పలువురిని విచారణ చేసిన తర్వాత నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన విషయం తెలిసిందే. ఘోష్ కమిషన్‌ను సవాల్ చేస్తూ పిటిషన్ : బ్యారే జీల్లో అవకతవకలపై విచారణ కోసం జస్టిస్ పీసీఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న జారీ చేసిన జీవో 6ను సవాలు చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారులు ఎస్.కె.జోషి, స్మితా సభర్వాల్‌లు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్‌లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టి మార్చి 12న తీర్పును రిజర్వు చేసింది.మా వాదనలను పరిగణలోకి తీసుకోలేదు : జస్టిస్ ఘోష్ కమిషన్‌పై తీర్పును ఈ నెల 8న వెలువరిస్తామని ప్రకటించినా కొంత ప్రక్రియ సిద్ధం కాకపోవడంతో కోర్టు ఏప్రిల్ 22కు వాయిదా వేసింది. జస్టిస్ ఘోష్ కమిషన్ చేపట్టిన విచార ణ ప్రక్రియలో ఉల్లంఘనలు జరిగాయని, అభియోగాలు మోపే ముందు తమ వాదనను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన ర్లు న్యాయస్థానం ముందు పేర్కొన్నారు. విస్తృత ప్రజాప్రయోజనాల దృష్ట్యా కమిషన్ వేశామం టూ, మరొకరి పరువు ప్రతిష్ఠలు దెబ్బతీయడం సరైన పద్ధతి కాదని చెప్పారు. మరోవైపు ప్రభుత్వం తరఫు న్యాయవాదులు మీ రాష్ట్రంలో ఏమైనా కేసు పెట్టరా : రాష్ట్ర పోలీ సులు ఏమైనా కేసు నమోదు చేశారా అని సీబీఐ అడగడంతో ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని స్పష్టం చేస్తూ తాజాగా ఈ నెల 7న సీబీఐకి మరో లేఖను ప్రభుత్వం రాసింది. సుదీర్ఘమైన విచారణ, వాంగ్మూలాల సేకరణ అనంతరం గత ఏడాది ఆగస్టులో కమిషన్ తన రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించింది. ఈ తీర్పు కాంగ్రెస్ కుట్రలకు చెంపపెట్టు అని పేర్కొన్నారు. వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న తీరును ఈ తీర్పు ఎండగట్టిందని స్పష్టం చేశారు. ఇకనైనా రాజకీయ కుట్రలు పక్కనపెట్టి ప్రభుత్వం రైతుల కోసం పనిచేయాలన్నారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పీసీసీ నివేదిక అని నిజమైందని మండిపడ్డారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ భవన్ వద్ద బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.' 'హైకోర్టు తీర్పు ప్రకారం కాళేశ్వరం కమిషన్ రిపోర్టు చెత్త బుట్టలో వేయదగినది. కమిషన్ కేసీఆర్, హరీశ్ రావు ఇతర అధికారులపై చర్యలు తీసుకోవాలి అని సూచించినపుడు వారి తరఫున వాదనలు కూడా తప్పనిసరిగా వినాల్సి ఉంటుంది. దానిని ఘోష్ కమిషన్ ఏ మాత్రం పాటించలేదు. దీని కారణంగా ప్రభుత్వం వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది" -కేసీఆర్ తరఫు న్యాయవాది"పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పు హర్షణీయం. కాంగ్రెస్ కక్షపూరిత విధానాలు మార్చుకోవాలి. కాళేశ్వ రంపై నిందలు వేసి కేసీఆర్ ప్రతిష్ఠ దెబ్బతీసే ందుకు కుట్ర చేశారు. కాళేశ్వరానికి రెండున్న రేళ్లు మరమ్మతులు చేయలేదు. గత్యంతరం లేక ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు చేస్తున్నా రు. కేసీఆర్‌పై చేసిన కాంగ్రెస్, బీజేపీ క్షమాపణ చెప్పాలి.

# ఎమ్మెల్సీల నియామకంపై విచారణ వాయిదా.. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** తెలంగాణలో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించిన వివాదంపై సుప్రీం కోర్టులో విచారణ జులై 22వ తేదీకి వాయిదా పడింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం కొత్తగా సిఫార్సు చేసిన అభ్యర్థులపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్‌కు మరికొంత సమయం కావాలని అటార్నీ జనరల్ కోరడంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేసిన ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్ (అజారుద్దీన్) ల నియామకంపై కొత్త గవర్నర్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అటార్నీ జనరల్ వెంకటరమణి ధర్మాసనానికి వివరించారు. ఈ నెల 31తో ఆరు నెలల గడువు ముగుస్తున్న తరుణంలో, గవర్నర్ తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఈ విచారణను కొనసాగించాలా లేదా ముగించాలా అన్నది తేలుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం విచారణను వాయిదా వేసింది.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాసోజు శ్రావణ్, కుర్రా సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేయగా.. అప్పటి గవర్నర్ తమిళిసై ఆ ఫైల్‌ను తిరస్కరించారు. దీన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేతలు కోర్టును ఆశ్రయించారు. అయితే, పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి, కొత్త వారిని నియమించుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని గతంలోనే జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం అభిప్రాయపడింది. ఆ మేరకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పాత సిఫార్సులను పక్కన పెట్టి. కొత్త నోటిఫికేషన్ ద్వారా కోదండరాం, అమీర్ అలీ ఖాన్ పేర్లను ప్రతిపాదించింది. వీరి నియామకంపై గవర్నర్ నిర్ణయం వెలువడితే ఈ న్యాయపరమైన చిక్కులు తొలగిపోయే అవకాశం ఉంది.

## హైకోర్టు తీర్పు ఎవరికీ చెంపపెట్టు కాదు



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై టీజేఏసీ అధ్యక్షులు కోదండరాం స్పందించారు. హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి జరిగిందని, లోపాలు ఉన్నాయని కాగ్, విజిలెన్స్, ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్‌లు ఇచ్చాయని తెలిపారు. ఈ నివేదికల ఆధారంగా కూడా చర్యలు తీసుకోవచ్చన్నారు. విచారణ చేయకపోతే సీబీఐదే తప్పవుతుందని టీజేఏసీ అధ్యక్షులు చెప్పుకొచ్చారు.కాళేశ్వరంలో తప్పు జరిగిందని తెలుస్తున్నప్పుడు చర్యలు తీసుకోడానికి ఇబ్బంది ఏంటని కోదండరాం ప్రశ్నించారు. 'బ్యారేజ్ నిర్మాణంలో పిల్లర్లు కుంగిపోయినవి మనకు కనిపిస్తుంది కదా... ఇంకేం కావాలి' అని అన్నారు. కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు ఎవరకీ చెంపపెట్టు కాదని కోదండరాం స్పష్టం చేశారు.

# ప్రతి 4 నిమిషాలకో మెట్రో ట్రైన్ ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో సర్వీసులు పెంపు




ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో నగర వాసుల ప్రయాణాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు మెట్రో రైళ్ల ఫ్రీక్వెన్సీని పెంచాలని మెట్రోరైలు యాజమాన్యం నిర్ణయించింది. ఆర్టీసీ సమ్మె కాలంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎల్‌టీఎంఆర్‌హెచ్ 56 మెట్రో సర్వీసులు నడపాలని నిర్ణయించింది. ఈ మేరకు తమ సర్వీసులను పెంచుతున్నట్లుగా ప్రకటించింది. మియాపూర్-ఎల్బీనగర్ మార్గంలో 4 నిమిషాలకో మెట్రో ట్రైన్ నడుపుతున్నట్లు తెలిపింది. నాగోల్-రాయదుర్గం మార్గంలో 3 నిమిషాల 40 సెకన్లకో మెట్రో ట్రైన్ నడుపుతు న్నట్లు మెట్రో అధికారులు ప్రకటించారు. సాధారణ రోజుల్లో ప్రస్తుత సమ్మె సమయంలో: మియాపూర్ - ఎల్బీ నగర్ కారిడార్ : సాధారణంగా పీక్ అవర్స్‌లో 3 నిమిషాల 40 సెకన్లకు ఒక రైలు, నాన్-పీక్‌లో 4 నిమిషాల 50 సెకన్లకు ఒక రైలు. ఇప్పుడు రోజంతా 4 నిమిషాల 20 సెకన్లకు ఒక రైలు.నాగోల్ - రాయదుర్గ్ కారిడార్ : సాధారణంగా నాన్-పీక్‌లో 5 నిమిషాల 20 సెకన్లకు ఒక రైలు. ఇప్పుడు రోజంతా 3 నిమిషాల 40 సెకన్లకు ఒక రైలు. సాధారణంగా వారపు రోజుల్లో ఉదయం 8 నుండి 10:30 వరకు, సాయంత్రం 5 నుండి 8 వరకు మాత్రమే 56 రైళ్లు నడిపేవారు. నాన్-పీక్ అవర్స్‌లో 44 రైళ్లకు తగ్గించేవారు. సమ్మె కారణంగా ఇప్పుడు ఆ తగ్గింపు ఉండదు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాత్రి 11 గంటల తర్వాత కూడా మెట్రో సర్వీసులు పొడిగించే అవకాశాన్ని ఎల్‌టీఎంఆర్‌హెచ్‌ఎల్ పరిశీలిస్తోందని స్పష్టం చేసిన హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ తెలిపారు.నగరంలో ప్రారంభమైన అద్దె బస్సుల రాకపోకలు : ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రభుత్వం, ఆర్టీసీ దృష్టిసారించాయి. ఈ మేరకు నగరంలో పలు అద్దె బస్సు సర్వీసులను నడిపిస్తోంది. వీటిని నిర్వహించేది ప్రైవేటు డ్రైవర్లే అయినందువల్ల అనుమతి ఇచ్చారు. అయితే కండక్టర్ లేకుండానే ఈ రెంట్ బస్సులు నడిపిస్తున్నాయి. సమ్మెతో అవస్థలు పడుతున్న ప్రయాణికులు : సమ్మె కారణంగా బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. కొంతమంది ర్యాపిడో, ఊబర్? లాంటి ప్రైవేటు సర్వీసుల ద్వారా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే అదనుగా ఆటో డ్రైవర్లు రేట్లు పెంచడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణికులకు సేవలందించాలని కోరుతున్నారు.అధికశాతం మందికి ప్రజా రవాణే ఆధారం : భాగ్యనగరంలో ఎంఎంటీఎస్ సర్వీసులతో నిత్యం 30 లక్షల మందికి పైగా ప్రయాణికులు ప్రజా రవాణా వ్యవస్థపై (ప్రభుత్వ)పై ఆధారపడి ఉండగా ఆర్టీసీలో 26 లక్షలు, ఎంఎంటీఎస్ 60 వేలు, మెట్రో 4.5 లక్షలు, లోకల్, ప్యాసింజర్ రైళ్లలో మిగిలినవారు నిత్యం ప్రయాణాలు సాగిస్తున్నారు. షేర్ ఆటో, క్యాబ్‌ల్లో ప్రయాణించేవారు మళ్లీ దీనికి అదనం. సమ్మె వల్ల బస్సులు పరిమితంగా నడుపుతుండటం వల్ల మిగిలిన విభాగాల్లో సర్వీసులను మరింత పెంచాల్సిన అవసరం అనివార్యంగా ఏర్పడింది. ఎంఎంటీఎస్ సర్వీసులు మరిన్ని పెంచినట్లయితే సబ్ అర్బన్ ప్రయాణాలు కొంత వరకు సాఫీగా సాగే అవకాశాలు ఉన్నాయి. మేడ్చల్, ఫలక్‌నుమా, చర్లపల్లి, నాంపల్లి, మల్కాజిగిరి, లింగంపల్లి మార్గాల్లో సర్వీసుల సంఖ్య పెంచితే అధికశాతం మంది వినియోగించుకోవడానికి వీలు ఉంటుంది.

# 'నేను ఆరోగ్యంగానే ఉన్నాను, ఎవరూ ఆందోళన చెందవద్దు




**హైదరాబాద్, ఏప్రిల్ 22:** పటాన్‌చెరు ఎమ్మెల్యే , బీఆర్ఎస్ నేత గూడెం మహిపాల్ రెడ్డి.. తన ఆరోగ్యంపై ఒక ప్రకటన విడుదల చేశారు. తాను ఇప్పుడు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని తేల్చి చెప్పారు. తన ఆరోగ్యం పట్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపారు. మంగళవారం రోజున సాయంత్రం హైదరాబాద్‌లోని తన నివాసంలో బాత్రూంలో నుంచి బయటికి వస్తున్న సమయంలో కాలుజారి పడటంతో గూడెం మహిపాల్ రెడ్డి గాయపడ్డారు. అయితే అది స్వల్ప గాయమేనని ఆయన తాజాగా వెల్లడించారు. వెంటనే ఆస్పత్రికి వెళ్లగా పరిశీలించిన డాక్టర్లు.. వారం రోజుల పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, అభిమానులు తన ఆరోగ్యంపై ఆందోళన చెందవద్దని గూడెం మహిపాల్ రెడ్డి హితవు పలికారు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతోపాటు.. భగవంతుడి కృప.. కార్యకర్తల అభిమానంతో తాను త్వరలోనే కోలుకుని ప్రజాసేవలోకి తిరిగి వస్తానని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు.ఇంట్లో బాత్రూంలో జారి పడడంతో నిన్న గూడెం మహిపాల్ రెడ్డికి గాయాలు అయ్యాయి. వెంటనే స్పందించిన సిబ్బంది, కుటుంబ సభ్యులు.. ఆయనను జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మహిపాల్ రెడ్డి త్వరగా కోలుకోవాలని అభిమానులు, పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు.ఇక అంతకుముందు సోమవారం రోజున ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైన గూడెం మహిపాల్ రెడ్డి వివిధ అంశాలపై కీలక సూచనలు చేశారు. ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు అత్యవసరమైన తాగునీరు, విద్యుత్ సరఫరాతోపాటు పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని హితవు పలికారు.లో వోల్టేజ్ సమస్య రాకుండా డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా కోసం కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే పటాన్‌చెరు నియోజకవర్గంలోని 5 మున్సిపాలిటీలకు మంజూరైన రూ.75 కోట్లను అతి త్వరలోనే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

## మరో సకల జనుల సమ్మెగా మారుస్తాం



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొంటున్నారని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడు తూ. అమరవీరులకు నివాళులర్పించి సమ్మెను ముందుకు తీసుకెళ్తామని.. కార్యా చరణ ప్రకటిస్తామని చెప్పారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాలయాపన కోసమే ప్రభుత్వం కమిటీ వేసిందని విమర్శించారు. కమిటీ అవసరం లేదని.. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు జేఏసీ చైర్మన్ తెలిపారు.ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను సర్కార్ వెంటనే ప్రారంభించాలని వెంకన్న డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగుతుందని.. వెనక్కి తగ్గమని స్పష్టం చేశారు. ప్రజా సంఘాలు సంపూర్ణంగా మద్దతిచ్చాయని... మరో సకల జనుల సమ్మెగా మారుస్తామని అన్నారు. సమ్మెకు మంద కృష్ణ మాదిగ, బీసీ సంఘం నేత ఆర్.కృష్ణయ్య మద్దతు ఇస్తున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం తమను చర్చలకు ఆహ్వానించాలని.. మరో సకల జనుల సమ్మె కాకుండా చూసుకోవాలని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న హెచ్చరించారు.

# కోర్టు తీర్పుతో కాంగ్రెస్, బీజేపీలకు కనువిప్పు కలగాలి



**మహబూబ్‌నగర్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు (పట్ల మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కమిషన్ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్ట్ ఆదేశించడంతో న్యాయం గెలిచిందన్నారు.కోర్టు తీర్పుతోనైనా కాంగ్రెస్, బీజేపీలకు కనువిప్పు కలగాలని అన్నారు.తెలంగాణను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్,బీజేపీలు అడ్డగోలుగా విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందారని విమర్శించారు. కేసీఆర్( ఖజ= ) ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్ర పన్నారని మండిపడ్డారు. కానీ న్యాయ స్థానాలపై నమ్మకంతో కేసీఆర్ ,హరీష్ రావు పోరాడగా చివరకు నిజం గెలిచిందన్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష్యలు, వేధింపులు మానుకోవాలని హితవు పలికారు. పాలనపై దృష్టి సారించాలని సూచించారు.

# సమ్మె కొనసాగిస్తున్న ఆర్టీసీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై యాజమాన్యం దృష్టి



ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టింది. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా 1000 బస్సులను అద్దె, ఔట్ సోర్సింగ్ విధానంలో నడపడానికి సిద్ధం చేసింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి కార్మికులు సమ్మె చేస్తామని పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధవారం 480 ఎలక్ట్రిక్ బస్సులను, 250 అద్దె బస్సులు, మరో 270 ఇతర బస్సులను పొరుగు సేవల పద్ధతిలో నడపనున్నట్టు ఆర్టీసీలోని ఓ కీలక ఉన్నతాధికారి తెలిపారు.కనీసం 2వేల బస్సులు అవసరం : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్?లో నిత్యం 3000 బస్సుల్లో సుమారు 26 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 1000 బస్సులతో నెట్టుకురావడం గ్రేటర్ ఆర్టీసీకి ఇప్పుడు పెద్ద సవాల్‌గా మారింది. ప్రయాణికుల అవసరాల మేరకు కనీసం 2 వేల బస్సులైన ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నడపాలి. 1000 బస్సులతో ట్రిప్పుల సంఖ్య పెంచినా డిమాండ్‌కు తగినన్ని సర్వీసులు సర్దుబాటు చేయడంలో పలు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ప్రధానమంత్రి ఈ డ్రైవ్ పథకం కింద తీసుకొచ్చిన ఎలక్ట్రికల్ బస్సుల్లో డ్రైవర్లు అందరూ ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తుండటంతో, కండక్టర్లనూ ఇదే విధానంలో నియమించాలని ఆర్టీసీ యాజమాన్యం భావిస్తోంది. గతంలో చేపట్టిన ఆర్టీసీ నియామకాల్లో అవకాశాలు రాని వారిని సమ్మె సమయంలో వినియోగించాలని ఆర్టీసీ పలు ఆలోచనలు చేస్తోంది.30 లక్షల మందికి పైగా ప్రజారవాణాపైనే : హైదరాబాద్? మహానగరంలో ఎంఎంటీఎస్ సర్వీసులతో నగరంలో నిత్యం 30 లక్షల మందికి పైగా ప్రజా రవాణా (ప్రభుత్వ)పై ఆధారపడి ఉండగా ఆర్టీసీలో 26 లక్షలు, ఎంఎంటీఎస్ 60 వేలు, మెట్రో 4.5 లక్షలు, లోకల్, ప్యాసింజర్ రైళ్లలో మిగిలిన వారు ప్రయాణాలు చేస్తున్నారు. క్యాబ్‌లు, షేర్ ఆటోల్లో ప్రయాణించేవారు మళ్లీ దీనికి అదనం. సమ్మె వల్ల బస్సులు పరిమితంగా నడుపుతుం డటంతో మిగిలిన విభాగాల్లో సర్వీసులను పెంచాల్సిన అవసరం అనివార్యంగా ఏర్పడింది. వగా ఉంటుంది. ఈ సమయంలో నగరంలో, శివారు ప్రాంతాల నుంచి ఎక్కువ బస్సులు నడపాల్సి ఉంటుంది. ఆఫీసులకు వెళ్లేవారు, విద్యార్థులు, రోజువారీ కార్మికులు, ప్రధానంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన అవసరం ఉంది. ఎల్బీనగర్, ఉప్పల్, ఇబ్రహీంపట్నం, హయత్‌నగర్, ఐటీకారిడార్, పటాన్‌చెరు మార్గాల్లో ఉద్యోగాలు చేసే వారు ఎక్కువగా ఉంటారు. దీంతో ఆఫీసుకు వేళల్లో అధిక సంఖ్యలో బస్సులు అవసరం ఉంటుంది. కామారెడ్డి, మెదక్‌లలో ఉద్రిక్తతలు : కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉద్రిక్తత తలెత్తింది. పోలీసుల బందోబస్తు మధ్య అద్దె బస్సు నడిపేందుకు డ్రైవర్ యత్నించగా ఆర్టీసీ కార్మికులు బస్సును అడ్డుకొని గాలి తీసేశారు. మెదక్ ఆర్టీసీ డిపో వద్ద కార్మికులు-పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. మెదక్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల నిరసనలను భగ్నం చేయడంతో కొద్ది సేపు వాతావరణం వేడెక్కింది. మెదక్ ఆర్టీసీ డిపో నుంచి మొదటి బస్సు పటాన్‌చెరుకు బయలుదేరింది. ఆర్టీసీ సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఉద్యోగుల మధ్య చర్చలు సఫలమైతేనే ఈ సమస్య కొలిక్కి వచ్చే అవకాశం ఉంటుంది.

## కాపులను కించపరిచే ఉద్దేశం నాకు లేదు



**రాజమండ్రి, ఏప్రిల్ 22:** తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్రంగా ఖండించారు. కాపు సామాజిక వర్గాన్ని కించపరిచే ఉద్దేశం తనకు లేదని, తన వ్యాఖ్యలను బ్లూ మీడియా ఉద్దేశ పూర్వకం గా వక్రీకరించిందని ఆయన మండిప డ్డారు. ఇప్పటికే సాక్షి పత్రికపై బొమ్మూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో కులాల మధ్య విభేదాలు సృష్టించి.. రాజకీయ పబ్బం గడుపుకోవాలని వైసీపీ ప్రయత్నిస్తోందని గోరంట్ల ఆరోపించారు. 'కులాల మధ్య చిచ్చు పెడుతుంటే మేము చూస్తూ ఊరుకోం.. రాజకీయంగా పతనం కావడంతోనే జగన్ ఇలాంటి అరాచకాలకు తెరలేపారు' అని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ.. 'రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో జనసేన, బీజేపీతో కలిసి పనిచేస్తున్నాం. తప్పుడు ప్రచారం చేస్తే ఎవరైనా సహించేది లేదు. నా వ్యాఖ్యలను సాక్షి పత్రిక వక్రీకరించింది. జగన్ ఒక 'సూసైడ్ స్క్వాడ్'ను తయారు చేశారు. విచ్ఛిన్న శక్తులకు తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా మారింది. దేవాలయాలు, వ్యక్తుల పైనా దాడులు చేయిస్తున్నారు. జక్కంపూడి రాజా లాంటి వాళ్ళను పిచ్చి ఆసుపత్రిలో చేర్చాలి. మాజీ ఎంపీ మార్గాని భరత్ రాజమండ్రి కంబాల చెరువు, దేవిచౌక్ ప్రాంతాలను అభివృద్ధి పేరుతో కంపుకొట్టించారు. కుర్రాళ్లు వాస్తవాలు తెలుసుకొని రాష్ట్ర భవిష్యత్తు గురించి మాట్లాడితే బాగుంటుంది. కూటమి ప్రభుత్వం సమన్వయంతో పని చేస్తోంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకే ఆలోచనా విధానంతో ముందుకు వెళ్తున్నారు. సిగ్గులేకుండా ఇసుక గురించి మాట్లాడుతున్న వైసీపీ నేతలకు దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసురుతున్నా.' అని అన్నారు.

# ఏపీ మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్‌రావు కన్నుమూత ప్రముఖుల సంతాపం



**అమరావతి, ఏప్రిల్ 22:** ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నాదెండ్ల భాస్కర రావు(90) ఉదయం కన్నుమూశారు. కొంత కాలంగా ఆయన ఆనారోగ్య సమస్యలతో బాధప డుతూ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో హాస్పిటల్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సమస్యలతో కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నారు. అంత్యక్రియలు : నాదెండ్ల భాస్కర్ రావు కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోబిలాషులు, అభిమానులు కడసారి చూసేందుకు వీలుగా ఆయన పార్థివ దేహాన్ని జూబ్లీహిల్స్‌లోని వారి స్వగృహం వద్ద ఉంచ నున్నారు. మధ్నాహ్నం 4 గంటలకు పంజా గుట్ట, హిందూ శ్మశానవాటికలో భాస్కరరావు అంత్యక్రియలు నిర్వహించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు. నాదెండ్ల భాస్కర్?రావు మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ప్రముఖుల సంతాపం : నాదెండ్ల భాస్కర్‌రావు మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. భాస్కర్‌రావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాదెండ్ల భాస్కర్‌రావు మృతి పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, సీపీఐ నేత నారాయణ సంతాపం తెలిపారు. ఎన్టీఆర్‌కే సవాల్ : నాదెండ్ల భాస్కర్‌రావు 1935 జూన్ 23లో గుంటూరులో జన్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదే శ్ చరిత్రలో అతి తక్కువ కాలం ముఖ్యమం త్రిగా నాదెండ్ల భాస్కరరావు పని చేశారు. 1984 ఆగస్టు 16 నుంచి సెప్టెంబరు 16 వరకు 31 రోజులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు నాదెండ్ల భాస్కర రావు ముఖ్యమంత్రిగా పనిచే శారు. 31 రోజుల పాటు సీఎం పీఠంపై కూర్చు న్నప్పటికీ తెలుగుదేశం పార్టీ రాజకీయ చరిత్రలో నిలిచిపోయే 'ఆగస్టు సంక్షోభం'లో అతను కీలక పాత్రధారి. అప్పట్లో ఎన్టీఆర్ వెన్నంటే ఉండి, ఆపై ఆయనకే సవాల్ విసిరిన వైనం నేటికీ చర్చనీయాంశమే. రాజకీయాల్లో కీలక పాత్ర: 1935 జూన్ 23న గుంటూ రులో జన్మించిన నాదెండ్ల భాస్కరరావు, ఉస్మానియా విశ్వవిద్యా లయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన 1978లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై, మర్రి చెన్నారెడ్డి, అంజయ్య మంత్రివర్గాల్లో కీలక శాఖలను నిర్వహించారు. 1982లో నందమూరి తారక రామారావు 'తెలుగుదేశం' పార్టీని స్థాపించినప్పుడు భాస్కరరావు కీలక పాత్ర పోషించారు. 1983 ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించాక, ఎన్టీఆర్ కేబినెట్‌లో ఆర్థికమ ంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఎన్టీఆర్ టెక్సాస్‌లో గుండె శస్త్రచికిత్స చేయించుకుని తిరిగి వచ్చిన వేళ రాష్ట్ర రాజకీయాలు అనూహ్య మలుపు తిరిగాయి. కాంగ్రెస్ మద్దతుతో 1984 ఆగస్టు 16న భాస్కరరావు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సరిగ్గా నెల రోజులకే పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. తిరిగి కాంగ్రెస్‌లో చేరి 1998లో ఖమ్మం ఎంపీగా గెలుపొందారు. 2019లో ఆయన బీజేపీలో చేరారు. ప్రస్తుతం నాదెండ్ల మనోహర్ ఏపీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు.

# వెంకట్రామిరెడ్డిని సస్పెండ్ చేసింది గత ప్రభుత్వమే



**అమరావతి, ఏప్రిల్ 22:** గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డిపై చర్యలు ప్రారంభమయ్యాయ ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు తెలిపారు. '2024లో ఆయనను సస్పెండ్ చేసింది మీ ప్రభుత్వమే' అని గుర్తుచేశారు. 2024 ఎన్నికల సమయంలో వెంకట్రామిరెడ్డి వైసీపీ జెండాలు పట్టుకుని ప్రచారం చేసినట్లు ఆధారాలు ఉన్నాయని తెలిపారు. బద్వేల్ రిటర్నింగ్ అధికారి ఇచ్చిన నివేదిక ఆధారంగానే అప్పట్లో వెంకట్రామిరెడ్డిపై నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి రాజకీయ ప్రచారంలో పాల్గొనడం 'కండక్ట్ రూల్స్'కు విరుద్ధమని.. అందుకే డిస్మిస్ చేశారని అశోక్ బాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆగష్టులో జరిగిన విచారణలో వెంకట్రామిరెడ్డి నేరం చేసినట్లు రుజువైందన్నారు. వెంకట్రామిరెడ్డి అరాచకాలు, నిబంధనల ఉల్లంఘనలన్నీ జీఓ 464లో స్పష్టంగా ఉన్నాయని చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా చంద్రబాబు తప్పు చేస్తున్నారం టూ జగన్ మాట్లాడటం హాస్యాస్పదమని మండిపడ్డారు. ఉద్యోగులకు రూ.30 వేల కోట్లు బాకీ పెట్టి, జీతాలు సకాలంలో ఇవ్వని వ్యక్తి జగన్ అంటూ విమర్శించారు. ఉద్యోగుల గురించి మాట్లాడే అర్హత, హక్కు జగన్‌కు లేదని అశోక్ బాబు వ్యాఖ్యానించారు. ఏబీ వెంకటేశ్వరరావు, ఎల్వీ సుబ్రహ్మణ్యం వంటి అధికారులను వేధించింది మరిచిపోయారా అని నిలదీశారు. ఉద్యోగులను బెదిరించి దేశంలో ఎక్కడా లేని విధంగా రివర్స్ పీఆర్సీ ఇచ్చిన ఘనత జగన్‌దే అంటూ దుయ్యబట్టారు. కూటమి పాలనలో ఇప్పటికే ఉద్యోగులకు రూ.22,000 కోట్ల మేర బకాయిలు చెల్లించామని చెప్పారు. గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీలో అక్రమాలకు పాల్పడి పబ్లిక్ స్థలాలను కూడా అమ్మేసుకున్న వ్యక్తి వెంకట్రామిరెడ్డి అని ఆరోపించారు. వెంకట్రామిరెడ్డి కుటుంబం మొత్తం వైసీపీ కార్యకర్తలే అని.. ఆయన భార్య ముషీరాబాద్ టికెట్ అడిగిన విషయం నిజం కాదా అని అశోక్ బాబు ప్రశ్నించారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు చనిపోతే పట్టించుకోని జగన్.. ఉద్యోగుల పాలిట 'నరకాసురుడు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నిబంధనల ప్రకారం, ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. తప్పు చేసిన వారు శిక్ష అనుభవించాల్సిందే అశోక్ బాబు స్పష్టం చేశారు.

## పల్నాడు జిల్లాలో నాటు బాంబుల కలకలం





**బెల్లంకొండ, ఏప్రిల్ 22:** పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం పాపాయపాలెం గ్రామంలో నాటు బాంబులు బయటపడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పాడుబడ్డ ఇంట్లో దొరికిన ఈ బాంబులు గ్రామంలో భయాందోళనలకు గురిచేశాయి. సమాచారం అందుకున్న పోలీసులు.. తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సుమారు ఐదు నాటు బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి చెందిన ఇంట్లో ఈ బాంబులు దొరకడం ఇప్పుడు పలు అనుమానాలకు తావిస్తోంది. పాత కక్షల నేపథ్యంలో ఏవైనా అవాంఛనీయ ఘటనలకు ప్లాన్ చేశారా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పోలీసులు.. బాంబు స్క్వాడ్ సహాయంతో గ్రామంలోని పలు అనుమానాస్పద ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇంకా ఎక్కడైనా పేలుడు పదార్థాలు నిల్వ ఉంచారా అన్న అంశంపై ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పిఠాపురం కూటమిలో ఆయన వైసీపీ కోవర్టు.



**పిఠాపురం:** పిఠాపురం కూటమి పార్టీల్లో తాజా ఫ్లెక్సీ వివాదం పెద్ద దుమారమే రేపింది.. టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మ, జనసేన పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబుల మధ్య మాటల యుద్ధం మొదలైంది. దొరబాబు చేసిన స్కామ్‌లు బయటపెడతానని వర్మ కామెంట్ చేస్తే.. వర్మ చీకటి బాగోతాలు తాను బయటపెడతానంటూ దొరబాబు కౌంటరిచ్చారు. తాజాగా దొరబాబుకు కౌంటర్‌గా వర్మ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో లేదని ప్రశ్నించినందుకు తనపై, టీడీపీ కార్యకర్తలపై దాడి చేసి అనరాని మాటలు అన్నారని ఆవేదన వ్యక్తం చేశారు వర్మ. పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌కు వ్యతిరేకంగా పనిచేసిన దొరబాబు ఈరోజు కూటమిలోకి వచ్చి పెత్తనం చలాయిస్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ కోవర్టుగా దొరబాబు పనిచేస్తూ కూటమిలో తగాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఫ్లెక్సీలో చంద్రబాబు నాయుడు ఫోటో లేదని ప్రశ్నించినందుకు తనపై కలబడి, టీడీపీ కార్యకర్తల్ని బయటకు తోసేశారని ఆవేదన వ్యక్తం చేశారు వర్మ. పిఠాపురం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటోను ఎందుకు వేయడం లేదంటూ ప్రశ్నించారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు అవమానం జరిగితే ఊరుకునేది లేదన్నారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అవమానం జరిగినా ఊరుకునేది లేదన్నారు.. ఎందుకంటే ఆయన్ను తామంతా కలిసి గెలిపించుకున్నామన్నారు. దొరబాబు ఎన్నికల సమయంలో కూటమికి వెన్నుపోటు పొడిచి వచ్చిన వ్యక్తి అంటూ ఆగ్రహం వ్యక్తం చఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో లేదని చెప్పిన సమయంలో.. పాడా కమిషనర్ ఫోటో విషయంలో తప్పు జరిగిందని చెప్పడంతో వివాదం ముగిసిందన్నారు వర్మ. కానీ ఇంతలో దొరబాబు వచ్చి తనను నెట్టేసి, మీద పడ్డారని.. కూటమి ధర్మం పాటిస్తూ.. చంద్రబాబుపై గౌరవంతో తాము ఏం మాట్లాడటం లేదన్నారు. ప్రతి సమావేశంలో చంద్రబాబు ఫోటో ఎందుకు తీసేస్తున్నారని ప్రశ్నించారు. తెలుగు దేశం పార్టీ బలమైన పార్టీ, పార్టీ అధినేత చెబితే వినే పార్టీ.. చంద్రబాబు వంటి క్రమశిక్షణ కలిగిన వ్యక్తి దగ్గర పెరిగాం కాబట్టి మర్యాదగా ఉంటున్నామన్నారు. తాను దొరబాబు చేసిన స్కామ్‌లు మొత్తం బయటకు తీస్తానన్నారు. ఆ స్కామ్‌లు బయటపడకుండా జాగ్రత్త పడేందుకు పార్టీ మారారన్నారు వర్మ.

# ఏప్రిల్ 24న సిట్ ముందు హాజరు కావాలి: లిక్కర్ కేసుపై రాజ్‌కెసిరెడ్డికి హైకోర్టు ఆదేశం




**అమరావతి, ఏప్రిల్ 22:** ఈనెల 24న సిట్ ముందు హాజరు కావాలని వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో మద్యం రవాణాలో మహా దోపిడీకి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డిని హైకోర్టు ఆదేశించింది. విచారణకు హాజరుకావాలంటూ సిట్ ఇచ్చిన నోటీసుకు కట్టుబడాల్సిందేనని కెసిరెడ్డికి తేల్చి చెప్పింది. ముందస్తు బెయిలుపై విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. వైఎస్సార్సీపీ హయాంలో ఏపీఎస్‌బీసీఎల్ డిపోల నుంచి ప్రభుత్వ దుకాణాలకు మద్యం రవాణా కాంట్రాక్టుల్లో రూ.200 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు దోచుకున్న వ్యవహారంపై సీఐడీ ఈ ఏడాది ఫిబ్రవరి 10న కేసు నమోదు చేసింది. వైఎస్సార్సీపీ ముఖ్య నేతల్లో పలువురు రెండు,మూడేసి జిల్లాలను వంతులేసుకుని బినామీలను ముందుపెట్టి మద్యం రవాణా పేరుతో ప్రభుత్వ ఖజానాకు రూ.కోట్ల మేర నష్టం కలిగించారని సీఐడీ పేర్కొంది. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తును సిట్ నిర్వహిస్తోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డి ముందస్తు బెయిలు కోసం హైకోర్టులో పిటిషన్ వేశారు. మంగళవారం జరిగిన విచారణలో పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే, న్యాయవాది అభయ్‌సిద్ధాంత్ వాదనలు వినిపించారు. ముందస్తు బెయిలు పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలని కోరారు. ఏప్రిల్ 24న హాజరు కావాలని హైకోర్టు ఆదేశం: విచారణకు హాజరుకావాలంటూ కెసిరెడ్డికి వాట్సాప్ ద్వార తరచూ నోటీసులిస్తున్నారన్నారు. ప్రయాణం చేసి సిట్ ముందు హాజరు అయ్యేందుకు తగిన సమయం ఇవ్వడం లేదన్నారు. నోటీసులకు స్పందించడం లేదని, విచారణకు సహకరించడం లేదనే కారణంతో అరెస్ట్ చేసే ప్రమాదం ఉందన్నారు. సిట్ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్తూ ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ జరపాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రం వెలుపల ఉంటూ కెసిరెడ్డి దర్యాప్తునకు సహకరించవాదనలు వినిపిస్తూ ఈ పిటిషన్‌పై డం లేదన్నారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయమూర్తి ఈనెల 24న సిట్ ముందు హాజరుకావాలని కెసిరెడ్డిని ఆదేశించారు. ప్రధాన సూత్రధారిగా కీలకపాత్ర: వైఎస్సార్సీపీ సర్కార్‌లో జరిగిన మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరఫున అన్నీ తానై కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (రాజ్ కెసిరెడ్డి) కీలక పాత్రధారిగా వ్యవహరించారు. 2019 ఎన్నికల కు ముందు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితో కలసి పనిచేసిన ఆయన వైఎస్సార్సీపీ అధికా రంలోకి రాగానే ప్రభుత్వ ఐటీ సలహాదారుగా నియమితుల య్యారు. ఆ పదవిలో ఉంటూనే తెరవెనుక లిక్కర్ స్కాంలో కీలక పాత్ర పోషించారు. అప్పట్లో ప్రభుత్వమే నిర్వహించిన మద్యం షాపులకు జే బ్రాండ్ల మద్యం సరఫరాలో ఈయన ఆదేశాలు కీలకంగా పని చేశాయి. కమీషన్లు చెల్లించిన కంపెనీల నుంచి ప్రతి నెలా రూ.60 కోట్లకు తగ్గకుండా వసూలు చేసి దాదాపు రూ.3500 కోట్లపైనే కొలగొ ట్టినట్లు సిట్ తేల్చింది. లంచాల నెట్‌వర్క్‌ను రూపొందించడంతో పాటు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పేరున్న ఓ నేతతో కలిసి హైదరా బాద్ జూబ్లీ హిల్స్‌లో ప్రత్యేకంగా కార్యాలయమే ఏర్పాటు చేసి దందా నిర్వహించినట్లు ఆధారా లు లభించాయి. కొనుగోలు చేయాలో ఏ రోజు, ఏ బ్రాండ్లు ఎంత మేరకు విక్రయించాలో రాజ్ కెసిరెడ్డే నిర్ణయించేవారని సిట్ నిర్ధారించింది.

# వెంకట్రామిరెడ్డి భార్యకు ముషీరాబాద్ టికెట్ అడగలేదా



**అమరావతి, ఏప్రిల్ 22:** ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కె. వెంకట్రామిరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం డిస్మిస్ చేయటం.. అధికార, విపక్షాల మధ్యన మాటల యుద్ధానికి దారితీస్తోంది. ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ కాండక్ట్ రూల్స్‌కు విరుద్ధంగా వైసీపీకి అనుకూలంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారనే కారణంతో ఏపీ ప్రభు త్వం వెంకట్రామిరెడ్డిని డిస్మిస్ చేసింది. ఆయ నకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా నిలుపుదల చేసింది. దీనిపై స్పందించిన వైసీపీ అధినేత వైఎస్ జగన్.. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను లేవనెత్తడమే వెంకట్రామిరెడ్డి చేసిన నేరమా అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గతంలో ఏపీఎన్జీవో అధ్యక్షుడిగా ఉన్న అశోక్ బాబు.. కర్ణాటకలో ఎన్నికల ప్రచారం చేసిన ప్పుడు ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే వైఎస్ జగన్‌కు కౌంటరిచ్చారు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ బాబు. వెంకట్రామిరెడ్డిని సస్పెండ్ చేసింది వైసీపీ ప్రభుత్వమేనని అశోక్ బాబు తెలిపారు. 2024లో కాకర్ల వెంకట్రామిరెడ్డిని సస్పెండ్ చేసినప్పుడు అధికారంలో ఉన్నది వైసీపీ ప్రభుత్వమేనని అశోక్ బాబు తెలిపారు. అప్పటి నుంచే వెంకట్రామిరెడ్డిపై చర్యలు ప్రారంభమయ్యాయన్న ఆయన.. 2024 ఎన్నికలలో వెంకట్రామిరెడ్డి వైసీపీ తరుపున ప్రచారం చేసినట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. బద్వేల్ రిటర్నింగ్ ఆఫీసర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా వెంకట్రామిరెడ్డి మీద అప్పట్లోనే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు వెల్లడించారు. ఆగస్టులో జరిగిన విచారణలో వెంకట్రామిరెడ్డి మీద వచ్చిన ఆరోపణలు నిజమని తేలటంతోనే డిస్మిస్ చేసినట్లు తెలిపారు. వైఎస్ జగన్ వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదన్నారుకాకర్ల వెంకట్రామిరెడ్డి కుటుంబమంతా వైసీపీ కార్యకర్తలేనన్న అశోక్ బాబు.. అడగటం నిజం కాదా అని ప్రశ్నించారు. వైఎస్ జగన్‌కు ఉద్యోగుల గురించి మాట్లాడే అర్హత లేదని.. ఎల్వీ సుబ్రమణ్యం, ఏబీ వెంకటేశ్వరరావు వంటి ఆఫీసర్లను వేధించిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఉద్యోగులకు రివర్స్ పీఆర్సీ ఇచ్చిన ఘనత వైసీపీది, వైఎస్ జగన్?ది అంటూ అశోక్ బాబు మండిపడ్డారు. కూటమి సర్కారు నిబంధనల ప్రకారం, ప్రజాస్వామ్యయుతంగా పాలన సాగిస్తోందని.. తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనని అశోక్ బాబు స్పష్టం చేశారు.

## ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తున్నాం



**రాప్తాడు(అనంతపురం):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ 22 నెలల్లోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. గొందిరెడ్డిపల్లి నుంచి పుల్లలరేవు వరకూ రూ.1.30 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డు, పుల్లలరేవులో రూ.50 లక్షలతో వేసిన సీసీ రోడ్లను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తూ 22 నెలల్లోనే రాప్తాడు మండలంలో రూ.26 కోట్లతో రోడ్లు వేశామన్నారు. గొందిరెడ్డిపల్లి నుంచి పుల్లలరేవు వరకూ తారు రోడ్డు నిర్మించామన్నారు. మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామన్నారు. కార్యక్ర మంలో మండల ఇన్‌చార్జి ధర్మవరపు మురళి, మండల కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ సాయినాథ్, నల్లాని ప్రసాద్, జాఫర్, గంగలకుంట రమణ, మరూరు గోపాల్ పాల్గొన్నారు.

# ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు: ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈసీకి బీజేపీ ఫిర్యాదు

**న్యూ ఢిల్లీ :**ప్రధానమంత్రి నరేంద్ర మోదీని 'ఉగ్రవాది' అంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. ఆయ నపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ని బీజేపీ ప్రతినిధి బృం దం బుధవారం కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ)ని కోరింది. ఎన్నికల సంఘంతో భేటీ జరిగిన అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మీడియాతో మాట్లాడుతూ, "రాజ్యసభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు వంటి బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి పదజాలాన్ని ఉపయోగించిన విషయా న్ని ఈసీ దృష్టికి తీసుకెళ్లాం" అని చెప్పారు. "ఎన్నికలు జరగనున్న తమిళనాడులో దేశ ప్రధానిని ఉగ్రవాది అంటూ ఖర్గే సంబోధిం చారు. ఇది అత్యంత దారుణమైన వ్యాఖ్య. ఇది భారత ప్రజలు ప్రధాని మోదీకి ఇచ్చిన మ్యాండే ట్‌ను అవమానించడమే. అంతకంటే ముఖ్యంగా ప్రజలు తమ నాయకుడిని ఎన్నికునే ప్రజాస్వా మ్య వ్యవస్థను అవమానించడం అవుతుంది. ఎందుకంటే ఒక్కసారి ఎన్నికైన తర్వాత ఆయన దేశం మొత్తానికి నాయకుడు" అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తమిళనాడు, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ, కాంగ్రెస్ తీవ్ర నైరాశ్యంలో ఉందని నిర్మలా సీతారామన్ అన్నారు. అందుకే ప్రధాని మోదీపై



ఉన్న తీవ్ర ద్వేషంతోనే కాంగ్రెస్ ఇలాంటి దారుణమైన వ్యాఖ్యలు చేస్తోందని ఆమె ఆరోపిం చారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి, ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరినట్లు ఆమె తెలిపారు.బహిరంగ క్షమాపణలు చెప్పాలి!ఈసీని కలిసిన ఈ బీజేపీ ప్రతినిధి బృందంలో సభ్యుడైన కేంద్ర పార్లమెం టరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మోదీపై ఆయన చేసిన వ్యాఖ్యలు చాలా అసహ్యంగా ఉన్నాయని అన్నారు."మేము ఖర్గేపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారం. దేశానికి బహిరంగ క్షమాపణలు చెప్పేలా ఖర్గేను కాంగ్రెస్ పార్టీ ఆదేశించాలని కోరాం" అని రిజిజు పేర్కొన్నారు. కమిషన్ తన ఫిర్యాదును చాలా ఓపికగా విందని, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందని ఆయన చెప్పారు. దేశ ప్రధానిని ఉగ్రవాది అని పిలిచే సాహసం మరెవరూ చేయకుండా ఉండేలా కమిషన్ ఒక గుణపాఠం నేర్పే చర్యలు తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కాగా, ఈసీని కలిసిన బృందంలో నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజుతోపాటు, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ కూడా ఉన్నారు.ఇంతకీ ఏం జరిగింది?చెన్నైలో జరిగిన విలేకరులు సమావేశంలో ఏఐఏడీఎంకే-బీజేపీ పొత్తును ఖర్గే విమర్శిస్తూ, ప్రధాని మోదీని 'ఉగ్రవాది' అని సంబోధించారు. తరువాత తాను అలా అనలేదని, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని, కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రధాని దుర్వినియోగం చేస్తూ, రాజకీయ పార్టీలను, ప్రజలను భయభ్రాంతులకు (టెర్రరైజింగ్) గురి చేస్తున్నార నే అర్థంలో చెప్పానని వివరణ ఇచ్చారు.'మోదీ ప్రజలను, పార్టీలను భయపెడుతున్నారు. నేను ఆయనను అక్షరాలా ఉగ్రవాది అని అనలేదు. ఆయన తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్షాలను కించపరుస్తున్నారు' అని ఖర్గే పేర్కొన్నారు. దీనిపై మంగళవారం బీజేపీ స్పందిస్తూ, ఖర్గే వ్యాఖ్యలను సుమోటోగా చెప్పించాలని ఎన్నికల సంఘాన్ని కోరింది. ఖర్గేపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ ఎస్)లోని వివిధ సెక్షన్ల కింద శిక్షార్హమైన చర్యలు తీసుకోవాలని, ఆయన ప్రచారంపై ఆంక్షలు విధించాలని మెమోరాండం సమర్పిం చింది. వాస్తవానికి ఖర్గే ఇంతకు ముందే వివరణ ఇచ్చినప్పటికీ బీజేపీ మాత్రం ఆయనపై విమర్శలు ఆపలేదు. అంతేకాదు, ఇంతకు ముందు కాంగ్రెస్ పార్టీని 'అర్బన్ నక్సల్ పార్టీ' అని విమర్శించింది. కాంగ్రెస్ పార్టీ రిమోట్ కంట్రోల్ దేశ వ్యతిరేక శక్తుల చేతుల్లో ఉందని ఆరోపించింది.

# బెంగాల్‌లో బాబ్రీ మసీదు కట్టనీయం

**నార్త్ 24 పరగణాలు:** పశ్చిమబెంగాల్ ముఖ్య మంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మరోసారి ఘాటు విమర్శలు చేశా రు. మమతా దీదీ ఎంత బలంగా కోరుకు న్నా, ఎన్ని గట్టి ప్రయత్నాలు చేసినా బెంగాల్‌లో బాబ్రీ మసీదును బీజేపీ కట్టనీయదని స్పష్టం చేశారు. టీఎంసీ సిండికేట్ ముఠాలను బెంగాల్ నుంచి పారిపోయేలా చేస్తామన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్



ఈనెల 23న జరుగనుండగా, రెండో విడత ప్రచా రంలో భాగంగా నార్త్ 24 పరగణాల జిల్లాలోని డుమ్ డుమ్ ఉత్తర్ ఏరియాలో బుధవారంనాడు జరిగిన ర్యాలీలో అమిత్‌షా పాల్గొన్నారు. బెంగాల్ మొత్తం సిండికే ట్లమయంగా మారింది. సిమెంట్, ఇసుక, ఇటుకలు ఏమి కావాలన్నా మీరు సిండికేట్లకు డబ్బులు చెల్లించాలి. డుమ్ డుమ్ ప్రజలకు నేను ఒకటే చెప్పదలచుకున్నాను. ఈనెల 5వ తేదీ తర్వాత ఈ సిండికేట్ సభ్యులు తట్టాబుట్టా సద్దుకుని బెంగాల్ నుంచి పారిపోవడమో, వసలపోవడ మో జరుగుతుంది' అని అమిత్‌షా అన్నారు. హుమయూన్ కబీర్ పేరుతో బాబ్రీ మసీదు నిర్మించాలని మమతాబెనర్జీ కోరుకుం టున్నా రని అమిత్‌షా విమర్శించారు. 'ఎవరూ ఆందో ళన చెందవద్దు. మమతా దీదీ ఎంత గట్టిగా కోరుకున్నప్పటికీ బెంగాల్‌లో బాబ్రీ మసీదు నిర్మాణాన్ని బీజేపీ అనుమతించే ప్రసక్తే లేదు' అని అన్నారు. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ, దుర్గాపూర్ మెడికల్ కాలేజీ, సౌత్ కోల్‌కతా లా కాలేజీలో ఘటనలు చూస్తే రాష్ట్రంలో శంతిభద్రతలు ఎంత దయనీయంగా ఉన్నాయో అర్థమవుతుందన్నారు. రాత్రివేళల్లో మహిళల సంచారంపై మమతాబెనర్జీ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని విమర్శించారు. మే 5 తర్వాత ఆ పరిస్థితి ఉండదని, చిన్నారి ఆడపిల్లలు కూడా ధైర్యంగా స్కూటరుపై బయటకు వస్తే ఏ దుండగుడు అడ్డుకునే పరిస్థితి ఉండదని చెప్పారు. 'బంగారు బంగ్లా' కలను బీజేపీ సాకారం చేస్తుందని, బెంగాల్ సంస్కృతి, వారసత్వాన్ని తిరిగి సుసంపన్న చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ఖాతా కూడా తెరవదు. .కాంగ్రెస్ పార్టీ తమిళనాడు, పుదుచ్చేరిలో రెండంకెల స్థాయిలో కూడా సీట్లు తెచ్చుకోలేదని, బెంగాల్‌లో ఆ పార్టీ ఖాతా తెరిచే పరిస్థితి కూడా లేదని అమిత్‌షా అన్నారు. చొరబాటుదారుల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించే వారికే ప్రజలు ఓటు వేయాల ని, ఈ ఎన్నికలు ఒక ఎమ్మెల్యేనో, ప్రభుత్వాన్నో ఎన్నుకోవడానికే సంబంధించి ఎన్నికలు కావని, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధి ంచిన ఎన్నికలని చెప్పారు. 294 అసెంబ్లీ స్థానాలున్న బెంగాల్‌లో తొలివిడత 152 నియోజకవర్గాల్లో ఈనెల 23న పోలింగ్ జరుగునుండగా, తక్కిన స్థానాల్లో ఈనెల 29న పోలింగ్ జరుగుతుంది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

# పహల్గాం ఘటన తర్వాత కీలక పరిణామం పాక్ ఉగ్రవాదులు హమాస్ మధ్య బలపడిన బంధం

**జమ్మూ, కశ్మీర్:**గతేడాది ఏప్రిల్‌లో జమ్మూ, కశ్మీర్‌లోని పహ ల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశాన్ని నివ్వెరపరి చింది. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఈ ఘటన తర్వాత పాకిస్థాన్ ఆధారిత ఉగ్రవాద సంస్థలపై భారత సైన్యం దాడులు చేసింది. కాగా, పహల్గాం ఘటన అనంతరం పాక్ ఉగ్రవా దులు, హమాస్ మధ్య సంబంధాలు బలపడి నట్టు కేంద్ర నిఘా వర్గాలు




భావిస్తున్నాయి పాలస్తీనా మిలిటెంట్ సంస్థ అయిన హమాస్ నాయకులు, పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోని పలు ఉగ్రవాద గ్రూపులతో సమా వేశం అయినట్టు తెలుస్తోంది. లష్కరే తొయ్యి బా, జైషే మహ్మద్ వంటి ఉగ్ర సంస్థల ప్రతిని ధులతో హమాస్ నేతలు చర్చలు జరిపినట్లు కేంద్ర దర్యాప్తు బృందం బయటపెట్టింది. గతేడాది ఏప్రిల్ నుంచి హమాస్‌తో పాక్ ఉగ్ర బృందాలు నాలుగు సార్లు సమావేశమైనట్టు తెలుస్తోంది. పాక్ నగరాల్లోనూ, పీఓకేలోనూ, బంగ్లాదేశ్‌లోనూ ఈ సమావేశాలు జరిగినట్టు సమాచారం గతేడాది జరిగిన పహల్గాం దాడి కూడా హమాస్ అమలు చేసే ప్రణాళికలు, శైలిలోనే జరిగినట్టు కేంద్ర దర్యాప్తు బృందం పేర్కొంది . పాక్ ఉగ్రసంస్థలతో హమాస్ నేతల చర్చల అజెండా ఏమిటనే విషయంలో పూర్తి క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలో దర్యాప్తు ఏజెన్సీలు.. నిఘా బృందాలను అప్రమత్తం చేశాయి. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని సూచించాయి.

# చార్‌ధామ్ యాత్ర 2026- తెరుచుకున్న కేదార్‌నాథ్ ఆలయం- మొబైల్ ఫోన్లపై నిషేధం

**కేథార్‌నాథ్ :**చార్‌ధామ్ యాత్రలో భాగంగా కేథార్‌నాథ్ ఆలయం బుధవారం (ఏప్రిల్ 22) తెరు చుకుంది. ఈ క్రమంలో బద్రీనాథ్ కేదార్‌నాథ్ ఆలయ కమిటీ (బీకేటీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. కేదార్‌నాథ్ ఆలయ ప్రాంగణంలో మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి ంది. ఆలయ పవిత్రతను కాపాడటంతో పాటు, భక్తుల దర్శనానికి ఎటువంటి ఆటంకం కలగ కుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే భక్తుల కోసం కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసింది.సీఎం హాజరుకేదార్‌నాథ్ ఆలయాన్ని అధికారికంగా ఏప్రిల్ 22న ఉదయం 8 గంటలకు వేద పూజలు, మంత్రోచ్చారణల మధ్య తెరిచారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ హాజరై, సంప్రదాయ, మతపరమైన ఆచారాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలాది మంది యాత్రికులు ఈ పుణ్యక్షేత్రం వద్దకు తరలివచ్చారుబీకేటీసీ కీలక నిర్ణయంఅయితే ఆలయ తలుపులు



తెరుచుకున్న నేపథ్యంలో బీకేటీసీ కీలక నిర్ణయం తీసుకుంది. కేథార్‌నాథ్ గుడి ప్రాంగ ణంలో మొబైల్ ఫోన్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించినట్లు బీకేటీసీ కమిటీ సభ్యుడు వినీత్ పోస్తి తెలిపారు. మొబైల్ ఫోన్‌ను ఆలయ ప్రాంగణంలోకి అనుమతించమని పేర్కొన్నారు. ఆలయం లోపల ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సోషల్ మీడియా కోసం రీల్స్ వంటివి చేయడా న్ని పూర్తిగా బ్యాన్ చేసినట్లు వెల్లడించారు. ఈ నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నిబంధనల పాటింపును నిర్ధరించడానికి నిఘా పెడతామని స్పష్టం చేశారు.చాలా మంది భక్తులు ఫొటోలు, వీడియోల కోసం మొబైల్ ఫోన్‌లను ఉపయోగిస్తున్నారని, ఇది దర్శనానికి ఆటంకం కలిగిస్తూ ఆలయ పవిత్రను దెబ్బతీస్తో ందని వినీత్ పోస్తి వివరించారు. అయితే భక్తులను ఆలయ ప్రాంగణానికి 80 మీటర్ల దూరంలో ఉన్న ఒక నిర్దేశిత ప్రదేశంలో మాత్ర మే ఫొటోలు, వీడియోలు తీసుకోవడానికి అనుమతిస్తామని వెల్లడించారు. అని వినీత్ పోస్తి పిలుపునిచ్చారు.51 క్వింటాళ్ల బంతిపూలతో అలంకరణమంచు కొండల నడుమ నెలకొన్న మహాశివుని పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్‌లో అపూర్వ ఆధ్యాత్మిక శోభ నెలకొంది. గూగుల్ మ్యాప్స్ ఉపయోగించి యాత్రికులకు కొండచరియలు విరిగిపడటం, ట్రాఫిక్ జామ్‌ల గురించి అలర్ట్స్ ఇస్తాం. ఇది వారు తమ ప్రయాణాన్ని తదనుగుణంగా నిలిపివేయడానికి లేదా సర్దుబాటు చేసుకోవ డానికి వీలు కల్పిస్తుంది. " అని ట్రాఫిక్ ఎస్పీ షాజహాన్ జావేద్ ఖాన్ తెలిపారు.బద్రీనాథ్ ఆలయంలో ఏర్పాట్లుమరోవైపు, బద్రీనాథ్ ఆలయాన్ని తెరిచేందుకు కూడా ఏర్పాట్లు చకాచకా జరుగుతున్నాయి. పవిత్రమైన డోలీ, గరుడ విగ్రహం బద్రీనాథ్‌కు బయలుదేరాయని బీకేటీసీ మీడియా ఇన్‌చార్జ్ హరీశ్ గౌర్ తెలిపారు. ఏప్రిల్ 23న ఉదయం 6.15 గంటలకు భక్తుల కోసం బద్రీనాథ్ ధామ్ ద్వారాలు తెరుచుకుంటాయని పేర్కొన్నారు. కాగా, ఉత్తరాఖండ్‌లోని హిమాలయ పర్వతాల్లో ఏప్రిల్ 19న చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైంది. అక్షయ తృతీయ సందర్భంగా ఉత్తర కాశీ జిల్లాలోని గంగోత్రి, యమునోత్రి ఆలయాలను ఆ రోజు తెరిచారు. ఏప్రిల్ 22న రుద్రప్రయాగ్‌లోని కేదార్‌నాథ్, ఏప్రిల్ 23న చమోలీలోని బద్రీనాథ్ ఆలయాలను తెరుస్తారు. అందుకోసం అధికారులు ఏర్పాట్లు చేశారు.

# మోదీకి చేపలు తినాలనిపిస్తే నేనే వండి పెడతాను

**బంగాల్ :** బంగాల్‌లో ఎన్నికల సమీపిస్తున్న వేళ అధికార టీఎంసీ, బీజేపీ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ముఖ్యంగా ఆహార సంస్కృతిలో భాగమైన 'ఝాల్‌మురి', చేపలు చుట్టూనే ఇరు పార్టీల రాజకీయాలు నడుస్తున్నాయి. రాష్ట్రంలో దీజీూ అధికారంలోకి వస్తే చేపలు, మాంసం, గుడ్లు తినడాన్ని నిషేధిస్తుందని ౹వీజ ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ తన విమర్శల తీవ్రతను మరింత పెంచారు. ఒకవేళ ప్రధానమంత్రికి చేపలు తినాలనిపిస్తే, తానే స్వయంగా ఆయన కోసం వండి పెడతానని వ్యాఖ్యానించారు. ఆదివారం ఝార్‌గ్రామ్‌లో జరిగిన ఎన్నికల ప్రచార పర్యటనలో భాగంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక చిన్న రోడ్డు పక్క దుకాణం వద్ద ఆగి 'ఝాల్‌మురి' రుచి చూసిన నేపథ్యంలో మమతా స్పందించారు. అదంతా కేవలం ఒక ప్రదర్శన మాత్రమేనని, ఆయన తిన్న 'ఝాల్‌మురి'ని ఆ దుకాణదారుడు తయారు చేయలేదని అభిప్రాయపడ్డారు. ఆ



చిరుతిండిని ౹ఞా+ సిబ్బంది తయారు చేసి ఉండవచ్చని ఆమె పరోక్షంగా వ్యాఖ్యానించిన ఆమె, దీనిని ఒక నాటకంగా అభివర్ణించారు.మహిళలకు అందించే 'లక్ష్మీర్ భండార్' ఆర్థిక సాయాన్ని రూ. 1,500కు పెంచుతానన్న హామీని తాను నెరవేర్చానని మమతా బెనర్జీ గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో తాను ఆ పని చేయగలిగినప్పుడు, దేశంలోని మహిళల కోసం ప్రధానమంత్రి ఎందుకు అలా చేయలేకపోయారని ప్రశ్నించారు. తాను ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తానని చెప్పిన మమత, ఎన్నికలకు ముందు బీజేపీ మాత్రం తప్పుడు హామీలు ఇస్తోందని ఆరోపించారు. అలాగే నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాలను అమ్ముకుం టోందని ఆమె ఆరోపించారు. రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నా యని, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను మెరుగుప రుస్తున్నామని తెలిపారు. బంగాల్‌లో టీఎంసీ వరుసగా నాలుగోసారి లబీజేపీ గెలవదు. తృణమూల్ కాంగ్రెస్ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. 2026 నాటికే మేము దిల్లీ నుంచి కూడా బీజేపీని తరిమికొడతాము. గత నెల రోజులుగా నేను బంగాల్ అంతటా విస్తృతంగా పర్యటిస్తున్నాను. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో నేను అర్థం చేసుకున్నాను. బీజేపీని ఎవరూ కోరుకోవడం లేదన్నది స్పష్టంగా తెలుస్తోంది" అని మమతా బెనర్జీ అన్నారు.ఎన్నికల సమయంలో ఎక్కడ అవకతవకలు జరిగినా తాను అక్కడికి వెళ్తానని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. ఒకవేళ తనను అడ్డుకుంటే ఇంట్లోనే కూర్చొని సత్యాగ్రహం చేస్తానని చెప్పారు. ఇంత పెద్ద సంఖ్యలో కేంద్ర బలగాలు, పరిశీలకులు, ఇతర అధికారులను మోహరించిన ఎన్నికను తాను ఎన్నడూ చూడలేదని అన్నారు. అంతకుముందు ఉత్తర 24 పరగణాల జిల్లాలోని జగద్దల్, ఉత్తర కోల్‌కతాలోని జోరాసంకోలో జరిగిన ర్యాలీలో పాల్గొని ఈమేరకు వ్యాఖ్యానించారు. కాగా, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్నికల సంఘం రికార్డు స్థాయిలో 2,450 కంపెనీల కేంద్ర పారామిలిటరీ బలగాలను మోహరించింది. వీటిలో దాదాపు 2.5 లక్షల మంది సిబ్బంది ఉన్నారు. పోలింగ్ రోజుకు ముందు మోటార్‌సైకిళ్లపై ప్రయాణించడంపై ఆంక్షలు విధించినందుకు ఎన్నికల సంఘాన్ని విమర్శించారు. ప్రజలు తమ మోటార్‌బైక్‌లను బయటకు తీసుకెళ్లడానికి అనుమతించకపోతే, వారు ఎలా ప్రయాణిస్తారు, పని నుంచి ఇంటికి ఎలా వెళ్తారని ప్రశ్నించారు.

# 2006 మాలేగావ్ పేలుళ్ల కేసు.. నలుగురు నిందితులకు విముక్తి

**ముంబై:** 2006లో మాలేగావ్‌లో జరిగిన పేలుళ్ల ఘటనతో లింకున్న కేసులో నలుగురు నిందితులకు బాంబే హైకోర్టు ఇవాళ విముక్తి కల్పించింది. ఆ కేసు నుంచి వాళ్లను డిశ్చార్జ్ చేసింది. ఆ నలుగురిపై స్పెషల్ కోర్టు నమోదు చేసిన అభియోగాలను హైకోర్టు కొట్టివేసింది. చీఫ్ జస్టిస్ శ్రీ చంద్రశేకర్, జస్టిస్ శ్యామ్ చందక్‌తో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. రాజేంద్ర చౌదరీ, ధాన్ సింగ్, మనోహర్ రామ్ సింగ్ నర్వారియా, లోకేశ్ శర్మలు దాఖలు చేసిన అప్పీళ్లను హైకోర్టు స్వీకరించింది. అయితే ఈ కేసులో కోర్టు ఆదేశాలకు చెందిన పూర్తి కాపీ ఇంకా అందాల్సి ఉన్నది. మాలేగావ్ పేలుళ్ల ఘటనలో నలుగురిపై ఐపీసీ, యూఏపీఏ సెక్షన్ల కింద కేసు బుక్ చేశారు.2006 సెప్టెంబర్ 8వ తేదీన నాసిక్ జిల్లాలోని మాలేగావ్ పట్టణంలో నాలుగు చోట్ల బాంబు పేలుళ్లు చోటుచేసుకున్నాయి. అయితే శుక్రవారం



ప్రార్థనలు ముగిసిన సమయంలో.. హమిదియా మజీద్, బడా ఖబరస్తాన్ ప్రాంతాల్లో పేలుళ్లు జరిగాయి. ముషావరత్ చౌక్ వద్ద కూడా పేలుడు జరిగింది. ఆ పేలుళ్లలో మొత్తం 31 మంది మృతిచెందగా, మరో 312 మంది గాయపడ్డారు. మహారాష్ట్ర ఏటీఎస్ పోలీసులు ఈ కేసును విచారించారు. ఈ కేసుతో లింకున్న 9 మంది ముస్లింలను అరెస్టు చేశారు. ఆ తర్వాత ఈ కేసును ఎన్ఐఏ తన ఆధీనంలోకి తీసుకున్నది. బ్లాస్ట్ వెనుక అతివాద తీవ్రవాదులు ఉన్నట్లు ఎన్ఐఏ ఆరోపించింది. దానిలో భాగంగా నలుగుర్ని అరెస్టు చేశారు.

# దేశంలో భానుడి విశ్వరూపం ప్రపంచంలోని 20 అత్యంత వేడి నగరాల్లో 19 మనవే.



**బీహార్:** భారత్‌లో ఎండలు మండిపోతున్నాయి. దేశంలోని చాలా ప్రాంతాల్లో 43 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రస్తుతం పంచవ్యాప్తంగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలకు భారత్ కేంద్రంగా మారింది. ఏప్రిల్ 21న విడుదల చేసిన డేటా ప్రకారం.. ప్రపంచంలోని 20 అత్యంత వేడి నగరాల జాబితాను పరిశీలిస్తే అందులో 19 నగరాలు భారత్‌లోనే ఉన్నాయి. దేశంలోని ఉత్తర, మధ్య, తూర్పు ప్రాంతాల్లో ఎండలు మండిపోతున్నాయి.బీహార్‌లోని భాగల్‌పూర్, ఒడిశాలోని తాల్చేర్, పశ్చిమబెంగాల్‌లోని అసన్‌సోల్ నగరాల్లో 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాయి. వీటితోపాటు బీహార్‌లోని బెగుసరాయ్, మోతిహారి, ముంగేర్, భోజ్‌పూర్, సివాన్‌లతోపాటు పశ్చిమబెంగాల్, తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ జాబితాలో భారత్ వెలుపల ఉన్న ఏకైక ప్రాంతం నేపాల్‌లోని లుంబిని కావడం గమనార్హం.

# కబడ్డీ ఆటలో పందెం కాసిన హోంమంత్రి.. కేసు నమోదుకు కోర్టు ఆదేశం

**బెంగళూరు:** ఒక రాష్ట్ర హోంమంత్రి చిక్కుల్లో పడ్డారు. కబడ్డీ టోర్నీ సందర్భంగా ఒక టీం గెలుపుపై సరదాగా పందెం కాశారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి కోర్టును ఆశ్రయి ంచగా ఆ హోంమంత్రిపై కేసు నమోదు చేయా లని న్యాయమూర్తి ఆదేశించారు. కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో ఈ సంఘటన జరిగింది. తుమకూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ప్రీ యూనివర్సిటీ కళాశాలల కబడ్డీ టోర్నమెంట్‌లో ఆ రాష్ట్ర హోంమంత్రి జీ పరమేశ్వర పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయపుర జట్టు గెలుస్తుందని ఆయన అంచనా వేశారు. జిల్లా డిప్యూటీ కమిషనర్ శుభా కల్యాణ్‌తో సరదాగా రూ.500 పందెం కాశారు.కాగా, కబడ్డీ



మ్యాచ్‌లో విజయపుర జట్టుపై దక్షిణ కన్నడ జట్టు గెలిచింది. హోంమంత్రి జీ పరమేశ్వర విజేత జట్టుకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కబడ్డీ మ్యాచ్‌పై తాను సరదాగా రూ.500 పందెం కాసి ఓడిపోయినట్లు బహిరంగంగా వెల్లడించారు.మరోవైపు హెచ్.ఆర్. నాగభూషణ్ అనే వ్యక్తి దీనిపై కోర్టులో ఫిర్యాదు చేశారు. సరదాగా చేసినప్ప టికీ బహిరంగంగా పందెం కాయడం చట్టవిరు ద్ధమని ఆరోపించారు. ముఖ్యంగా కీలకమైన రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి బెట్టింగ్‌ను ప్రోత్సహించకూడదని ఆయన వాదించా రు.కాగా, బెంగళూరులోని 42వ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి కేఎన్ శివకుమార్ ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్నారు. కబడ్డీ మ్యాచ్‌లో పందెం కాసిన హోంమంత్రి జీ పరమేశ్వర్‌పై కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పోలీస్ డిపార్ట్‌మెంట్ దీనిపై హోంశాఖకు రిపోర్ట్ చేసింది.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# ర్యాంకుల గోలతో విద్యార్థులపై ఒత్తిడి !

టీవీలు, పేపర్ల నిండా ర్యాంకుల గోల. మా వద్ద చదివిన వారికి ర్యాంకులే ర్యాంకులు అంటూ... ప్రకటనలు..1,2,3 ఇలా టీవీల్లో ఊదరగొడుతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే...ర్యాంకుల గొడవలో పిల్లల్లో సృజనాత్మకతను దెబ్బతీస్తున్నారు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేసి, పేద మధ్యత తరగతి వారిని మాయలో పడేస్తున్నారు. ఇంతపెద్ద దేశంలో ఇలాంటి చదువులు సాగుతున్నందుకు సిగ్గుపడాలి. ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా భ్రష్టు పడుతోంది. ప్రభుత్వ హాస్టళ్లు నానాటికి తీసికట్టుగా తయారవుతున్నాయి. విద్యార్థులకు సరైన తిండి దక్కడం లేదు. ఫుడ్ పాయిజనింగ్‌తో చస్తున్నారు. అయినా పెద్దగా చర్యలు తీసుకోవడం లేదు. నానా రకాల పేర్లతో హాస్టళ్లు పెట్టి పిల్లలను ఘోష పెడుతున్నారు. ఇక ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు కట్టుకోలేనంత, తట్టుకోలేనంతగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేదు. తల్లిదండ్రులు ధర్నాలు చేసినా, ఫీజలు భారం నుంచి తప్పించడం లేదు. జీవితమంటే చదువులు, మార్కులు, ర్యాంకులే అన్న విధంగా విద్యారంగం తయారయ్యింది. ప్రైవేట్ మాఫియాలో అసలు విద్య గంగలో కలసిపోతోంది. ర్యాకులే విజయానికి కొలమానాలుగా మారాయి. నేటి విద్యావిధానం మార్కులు, ర్యాంకుల చుట్టూనే తిరుగుతోంది. పిల్లల ప్రతిభను ఈ కొలమానంతో కొలవడం దారుణం. ర్యాంకుల వేటలో పిల్లల మానసిక ఒత్తిడిని పెంచుతున్నారు. ఇటీవలి కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలు సామాజిక సమస్యగా మారింది. చదివేది, పరీక్షలు రాసేదీ విద్యార్థులైతే, వాటి ఫలితాల కోసం ఎదురు చూసేది, వారి భవితపై అంచనాలు పెంచుకునేది వారి తల్లిదండ్రులు. వారి ర్యాంకులతో వ్యాపారం చేసేది ఆయా విద్యాసంస్థలు. ఈ ఒత్తిళ్ల మధ్య చదువులు, ర్యాంకుల వాతావరణానికి తోడు రకరకాల ఆర్థిక, సామాజిక, వివక్షల వంటి అనేక కారణాలు విద్యార్థుల్లో విపరీతమైన మానసిక సమస్యలను సృష్టిస్తున్నాయి. తల్లిదండ్రుల అంచనాల ను, విద్యాసంస్థల ఒత్తిళ్లను తట్టుకోలేక కుంగుబాటుతో, నిస్సహాయతతో కొందరు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. తాజాగా వచ్చిన ఇంటర్ ఫలితాల అనంతరం పదుల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. పరీక్షల్లో ఫెయిలైతే జీవితం ముగిసిపోయినట్లే అన్న భావనలో..ఆత్మహత్యలే శరణ్యమని భావిస్తున్నారు. జీవితంలో చదువు, కెరీర్ ఒక భాగం మాత్రమే. అని వారికి అవగాహన కల్పించడం లేదు. మంచిచెడుల విచక్షణను తెలియజెప్పడం లేదు. ఇంటర్ ఫలితాలు వచ్చాక ఇటీవల తెలంగాణలో ఒక్క రోజులోనే ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే, ఎపి లో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాలొచ్చిన ప్రతిసారీ చిన్నారుల ఆత్మహత్యల వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. కార్పొరేట్ విద్యా ఫ్యాక్టరీలు ర్యాంకుల కోసం విద్యార్థులను యంత్రాల్లా మార్చుతున్నాయి. పిల్లలపై తల్లిదండ్రుల అంచనాలకు హద్దు లేకుండా పోతోంది. వారి అంచనాలను అందుకోలేక మరొకరితో పోల్చడాన్ని తట్టుకోలేక.. బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇవి కేవలం పిల్లల వ్యక్తిగత వైఫల్యాల ఫలితం కాదు. సమాజం, విద్యావ్యవస్థలోని లోపాలను ప్రతిబింబిస్తోంది. సుప్రీంకోర్టు సైతం ఇది వ్యవస్థాగత లోపానికి నిదర్శనం అని వ్యాఖ్యానించిందంటే.. పరిస్థితి తీవ్రత ఎంతగా వుందో అర్థం చేసుకోవచ్చు. పరీక్షల ఒత్తిడిలో వున్న పిల్లలకు కుటుంబ సభ్యుల మద్దతు ఎంతో అవసరం. వారికి మానసిక స్థయిర్యాన్ని ఇవ్వడం ముఖ్యం. మార్కులు, ర్యాంకుల కోసమే పుట్టలేదన్న విషయం పిల్లల్లో నూరిపోయాలి. ఫెయిలైతే మళ్లీ చదువుకునేందుకు అవకాశం ఉంది. అసలు చదువే ఇష్టం లేకపోతే అభిరుచి వున్న మరో రంగంలో సత్తా చాటడానికి విశాల ప్రపంచం ఉంది. తరగతి గదిలో వెనకబడిన వారు జీవితంలో అద్భుతాలు సాధించిన ఘటనలు అనేకం చరిత్రలో వున్నాయి. సచిన్ టెండూల్కర్, ధోనీ వంటి ప్రముఖ క్రికెటర్లు హైస్కూల్ చదువులతోనే సరిపెట్టుకున్నారు. ఇప్పుడు పేరున్న వారంతా అభిరుచి కలిగిన రంగంలో స్వయంకృషితో ఎదిగినవారే. ఇంటర్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయనో, పదిలో ఫెయిల్ అయ్యామనో తనువు చాలిస్తే భవిష్యత్‌లో దేశం ఒక గొప్పవ్యక్తిని కోల్పోయినట్టే. మన శ్రమతో కొత్త చరిత్రను లిఖించాలి. ఇవన్నీ ఒక ఎత్తయితే విద్యారంగంలో సంస్కరణలు ముఖ్యం. ర్యాంకుల గోల, ఫీజలు గోల పోయేలా ప్రభుత్వరంగంలో స్కూళ్లను, కాలేజీలను బలోపేతం చేయాలి. ఒకేతరహా విద్య అందరికీ అందేలా చేయాలి. ముఖ్యమంగా ప్రైవేట్ స్కూళ్ల దోపిడీని అరికట్టాలి. లక్షల్లో ఫీజులు వసూళ్ల దందాను ఆపాలి. అలాగే ర్యాంకుల చదవులను ఆపాలి. పలు తరహాల సిలబస్‌లకు బ్రేక్ వేయాలి. ప్రధానంగా ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేసి, టీచర్లను నియమిస్తే..పేదలు కార్పోరేట్ స్కూళ్ల మోజులో పడరు. వాటి వెనకాల పరుగెత్తరు. ఇది గుర్తించి ఉమ్మడి ఎపిలో ప్రభుత్వాలు చర్యలకు ఉపక్రమించాలి.

## కాల్పుల విరమణ పొడిగించిన ట్రంప్

**స్పష్టమైన ప్రతిపాదనతో రావాలని ఇరాన్‌కు సూచన**

**ట్రూత్ సోషల్ మీడియాలో వెల్లడించిన అధ్యక్షుడు**



**వాషింగ్టన్,ఏప్రిల్22:** ఇరాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరుదేశాల మధ్య గతంలో కుదిరిన కాల్పుల విరమణను పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్ నాయకత్వం ఒక సమగ్ర ప్రతిపాదనను సమర్పించే వరకు ఈ కాల్పుల విరమణ కొనసాగుతుందని తెలిపారు. అమెరికా, ఇరాన్ మధ్య ఈ నెల 8వ తేదీన కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. రెండు వారాల ఈ సీజ్ ఫైర్ మరో కొద్ది గంటల్లో ముగియనుందనగా ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, పాకిస్థాన్ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకే కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించినట్లుగా ట్రంప్ తెలిపారు. ముఖ్యంగా పాక్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ల అభ్యర్థన మేరకు సైనిక చర్యను వాయిదా వేసి, దౌత్య చర్చలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లుగా పేర్కొన్నారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ ఖాతా ద్వారా వివరాలను వెల్లడించారు.అయితే, సీజ్ ÷ర్ కొనసాగుతున్న సమయంలోనే ఇరాన్‌పై సముద్ర దిగ్బంధనాన్ని కొనసాగించాలని సైన్యానికి ఆదేశాలు ఇచ్చినట్లుగా ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ ప్రభుత్వంలో అంతర్గత విభేదాలు తీవ్రంగా ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో వారు ఏకీకృత ప్రతిపాదనతో రావడానికి సమయం అవసరం. అందుకే ఈ దాడిని నిలిపివేసి, సీజ్‌÷ర్ పొడిగించాం అని తెలిపారు. బ్లాకేడ్ కొనసాగించాలని ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై ఇరాన్ మండిపడింది. ఇది కాల్పుల విరమణకు వ్యతిరేకమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అర్ఘాచీ విమర్శించారు. వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడమంటే యుద్ధ చర్యే అని సమానమని అన్నారు. తమ ప్రయోజనాలను రక్షించుకోవడం ఇరాన్‌కు తెలుసని స్పష్టం చేశారు. ఇక పాక్‌లో జరగాల్సిన చర్చలకు హాజరుకాకూడదని ఇరాన్ నిర్ణయించుకున్నట్లుగా టస్నీమ్ వార్త సంస్థ వెల్లడించింది. అమెరికా అతిగా డిమాండ్లు చేస్తుందని.. అవి ఒప్పందానికి అడ్డుగా మారుతున్నాయి కాబట్టి చర్చల్లో పాల్గొనడం వ్యర్థమని అభిప్రాయపడుతున్నట్లుగా పేర్కొంది. ఇదిలావుంటే ఇరాన్‌తో ప్రస్తుతం కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా ఒక హెచ్చరిక జారీ చేసింది. ఈ కాల్పుల విరమణ అనేది 'అపరిమిత కాలం' కోసం కాదని, ఇరాన్ తన బాధ్యతలను నెరవేర్చుడానికి ఒక నిర్దిష్ట సమయం మాత్రమే కేటాయించామని అమెరికా ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు. ఈ అంశం గురించి సదరు అధికారి 'యాక్సియోస్' పత్రికతో మాట్లాడుతూ, ఇరాన్ నిబంధనలను పాటించకపోతే ప్రస్తుతం ఉన్న కాల్పుల విరమణను ఎప్పుడైనా రద్దు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉద్రిక్తతలను తగ్గించడానికి ఇరాన్‌కు ఒక అవకాశం ఇచ్చామని, అయితే దీనిని ఆ దేశం బలహీనతగా భావించకూడదన్నారు. అణ్వాయుధ కార్యక్రమాలు, ప్రాంతీయ ఉగ్రవాద సంస్థలకు మద్దతు లేదా ఇతర దౌత్యపరమైన అంశాలపై ఇరాన్ నుంచి ఆశించిన మార్పులు రాకపోతే తదుపరి చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు. పశ్చిమాసియాలో నెలకొన్న అస్థిరతను అరికట్టడానికి అంతర్జాతీయ సమాజం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయితే, ఇరాన్ తన ప్రాక్సీ గ్రూపుల ద్వారా లేదా నేరుగా వివాదాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదని అమెరికా పదేపదే చెబుతోంది.

## సైబర్ నేరాలు పురుగుతున్న వేళ



**బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల ప్రక్షాళన అవసరం**

**ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రాకు సిపి సజ్జనార్ లేఖ**

**హైదరాబాద్,ఏప్రిల్22:** సైబర్ నేరాలను అరికట్టాలంటే బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల ప్రక్షాళన అవసరమని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. సైబర్ ముఠాలకు 'మ్యూల్ అకౌంట్లు' వరంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నగర పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ ఆక్టోపస్' దర్యాప్తులో వెలుగుచూసిన అంశాల ఆధారంగా బ్యాంకింగ్ వ్యవస్థలోని లోపాలను వివరిస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రాకు లేఖ రాశారు. ఖాతాల ప్రారంభంలో కేవైసీ ధ్రువీకరణలో జరుగుతున్న నిర్లక్ష్యం ప్రధాన సమస్యగా ఉందని సీపీ పేర్కొన్నారు. బ్రాంచ్ స్థాయి అధికారులపై జవాబుదారీతనం నిర్ధారిస్తూ అన్ని వాణిజ్య బ్యాంకులకు కఠిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఆర్బీఐ మార్గదర్శకాల అమలుపై తక్షణమే సిస్టమిక్ ఆడిట్ నిర్వహించాలని సూచించారు. ప్రజల సొమ్మును కాపాడాల్సిన కొంతమంది బ్యాంకు అధికారులే సైబర్ నేరగాళ్లతో కుమ్మక్కవుతున్నారని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ లో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ కేవైసీ వెరిఫికేషన్‌లో జరిగిన లోపాలు భద్రతా వైఫల్యానికి నిదర్శనమని తెలిపారు. సైబర్ నేరాలకు సహకరించిన బ్యాంకు అధికారులను గుర్తించి ఆర్బీఐకి నివేదించి వారిని శాశ్వత బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాలని సూచించారు. మ్యూల్ అకౌంట్లపై నిరంతర పర్యవేక్షణ కోసం ఆర్బీఐ, బ్యాంకులు, పోలీసులతో కూడిన జాయింట్ వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి వేదికల్లో వచ్చే అధిక లాభాల ప్రకటనలను నమ్మవద్దని, 'డిజిటల్ అరెస్ట్' పేరిట వచ్చే బెదిరింపులకు భయపడవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే 'గో÷–డలెన్ అవర్'లో 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా అధికారిక వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సూచించారు.

## సీజ్‌ఫైర్ పొడిగిస్తూ ప్రకటన



**జెడి వాన్స్ ఇస్లామాబాద్ పర్యటన రద్దు**

**వాషింగ్టన్,ఏప్రిల్22:** ఇరాన్‌తో సీజ్‌ఫైర్‌ను పొడిగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో జరగాల్సిన శాంతి చర్చలు రద్దు అయ్యాయి. ఇక అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా తన పాక్ పర్యటన రద్దు చేసుకున్నట్లు వైట్‌హౌజ్ ధ్రువీకరించింది. ఈనెలలో రెండోసారి జేడీ వాన్స్ పాక్‌లో పర్యటించాల్సి ఉంది. ఇరానీ ప్రతినిధులతో ఓ డీల్ కుదుర్చుకునేందుకు ఆ ట్రిప్ జరగాల్సి ఉంది. కానీ కాల్పుల విరమణను పొడిగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడంతో వాన్స్ జర్నీ నిలిపివేశారు. అయితే ఒకవేళ వ్యక్తిగత సమావేశాలు ఏమైనా ఉంటే దానిపై ప్రకటన చేస్తామని వైట్‌హౌజ్ అధికారులు చెప్పారు. ఇరాన్‌తో సీజ్‌÷ర్‌ను నిరవధికంగా పొడిగించడం పట్ల ట్రంప్‌కు థ్యాంక్స్ చెప్పారు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్. మా రిక్వెస్ట్‌ను ఆమోదించి సీజ్‌÷ర్ ప్రకటించడం సంతోషకరమని, దీని వల్ల దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగుతుంటాయని అన్నారు. పాకిస్థాన్‌పై విశ్వాసాన్ని, నమ్మకాన్ని ప్రదర్శించారని, ఇరాన్‌తో సమస్యను పరిష్కరించేందుకు దౌత్యపరంగా తమ ప్రయత్నాన్ని వీడబోమన్నారు. ఇరు దేశాలు సీజ్‌÷ర్‌ను కొనసాగిస్తూ సమగ్రమైన శాంతి ఒప్పందాన్ని కుదుర్చు కుంటాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ కూడా ట్రంప్ నిర్ణయాన్ని స్వాగతించారు. ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇది కీలకమైన అడుగు అని, దీని ద్వార దౌత్యం నిర్వహించేందుకు మార్గం సులువు అవుతుందని, అమెరికా–ఇరాన్ మధ్య విశ్వాసం పెరుగుతుందని సెక్రటరీ జనరల్ ప్రతినిధి స్టీఫానే డుజారిక్ తెలిపారు. సీజ్‌÷ర్‌ను ఉల్లంఘించకుండా, నిర్మాణాత్మకంగా చర్చలు నిర్వహించాలన్నారు. శాంతి చర్చల అంశంలో పాక్ ఇచ్చిన మద్దతును ఆయన ప్రశంసించారు.

## ఆర్థికంగా కుదేలవుతున్న ఇరాన్



**రోజుకు సుమారు 500 మిలియన్ల డాలర్లు నష్టం**

**వాషింగ్టన్,ఏప్రిల్22:** ఇరాన్ ఆర్థికంగా కుదేలవుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్ ఆదాయం పడిపోతున్నట్లు ఆచయన చెప్పారు. హోర్ముజ్‌ను తక్షణమే ఓపెన్ చేయాలని ఇరాన్ భావిస్తున్నదని, ఎందుకంటే వాళ్లకు నగదు కొరత ఏర్పడిందన్నారు. ప్రతి రోజూ ఆ దేశం సుమారు 500 మిలియన్ల డాలర్లు నష్టపోతున్నదని ట్రంప్ తెలిపారు. మిలిటరీకి, పోలీసులకు జీతాలు అందడం లేదని ఫిర్యాదులు వస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. హోర్ముజ్‌ను మూసిన ఇరాన్ ఆ పరిస్థితి నుంచి బయటపడేందుకు ఇబ్బందిపడుతున్నట్లు ఆయన తెలిపారు. జలసంధిని బ్లాకేడ్ చేసినట్లు తాము చెప్పడం వల్లే ఇరాన్ దాన్ని మూయాలని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. వాస్తవానికి నాలుగు రోజుల క్రితం తన వద్దకు కొందరు వచ్చి హోర్ముజ్‌ను ఓపెన్ చేయాలని కోరారని, కానీ ఒకవేళ హోర్ముజ్‌ను తాము ఓపెన్ చేస్తే, అప్పుడు ఇరాన్‌తో డీల్ కుదుర్చుకోలేమన్నారు. ఒకవేళ ఆ దేశాన్ని మొత్తం పేల్చివేస్తే తప్ప మళ్లీ ఆ డీల్ కుదిరే అవకాశం ఉండదని ట్రంప్ అన్నారు.

# సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులు వేగవంతం చేసి వర్షాకాలానికే గోదావరి జలాలు అందించాలి

- అధికారులు అలసత్వం వీడి పనులు ముమ్మరం చేయాలి
- గోదావరి జలాలతో ఉభయ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయి
- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**సత్తుపల్లి :** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో భాగమైన సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులను వేగవంతం చేసి రాబోయే వర్షాకాలానికి సత్తుపల్లి ఆయకట్టుకు గోదావరి జలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం సత్తుపల్లి నియోజకవర్గంలోని యతలకుంటలో ఉమ్మడి జిల్లా అధికారులతో కలిసి, అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమక్షంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు నుంచి యతలకుంట వరకు సాగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న బ్రిడ్జులు, రోడ్డు క్రాసింగ్లు, కాలువ పనుల అమలులో ఉన్న లోపాలు, సమస్యలపై అధికారులకు పలు సూచనలు చేసి, ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పర్యవేక్షణను మరింత పెంచాలని సూచించారుఅనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు అలసత్వాన్ని విడిచిపెట్టి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా సుమారు 43 కిలోమీటర్ల పొడవున 1.46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనులు చేపట్టిందన్నారు. మొత్తం రూ.700 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పనుల్లో ఇప్పటివరకు సుమారు రూ.600 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. యతలకుంట టర్మినల్‌కు సంబంధించిన మొత్తం 1.78 కిలోమీటర్ల పనుల్లో చివరి 30 మీటర్ల పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరిలో వరదలు వచ్చేలోపు టర్మినల్ ఎగువ భాగంలోని స్ట్రక్చర్ నంబర్లు 5 నుంచి 10 వరకు ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మే నెలాఖరులోగా అసంపూర్తిగా ఉన్న అన్ని స్ట్రక్చర్ల పనులను పూర్తి చేయాలని, వర్షాకాలానికి ముందే టన్నెల్ ఎగువ భాగంలో ఉన్న ఆరు స్ట్రక్చర్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులు పూర్తిగా మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. కోర్టు కేసులు లేదా భూసంబంధిత సమస్యల కారణంగా ఎక్కడైనా పనులు ఆలస్యమైతే వెంటనే జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. చిన్నచిన్న భూ సమస్యల కారణంగా పనులు నిలిచిపోవడం సమంజసం కాదని, రైతులతో చర్చించి సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలను సమయానికి తెలియజేయకుండా పనులు నిలిపివేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూసేకరణలో కొన్ని సమస్యలు, అవసరమైన అనుమతులు ఇంకా పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ వాటిని త్వరితగతిన పరిష్కరించి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కోర్టు కేసుల కారణంగా మరో ఒక కిలోమీటర్ కాలువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఆయకట్టు ఖమ్మం జిల్లా పరిధిలో ఉండగా, నిర్మాణ పనులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో కొనసాగుతున్నందున ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అటవీ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఒక్క కిలోమీటర్ పనుల కోసం వేల కోట్ల వ్యయం జరుగుతున్న ఈ ప్రాజెక్టులో చిన్న కారణాల వల్ల పనులు నిలిచిపోవడం సరికాదని మంత్రి స్పష్టం చేశారు. ఏ సమస్య వచ్చినా వెంటనే జిల్లా కలెక్టర్లు లేదా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. యతలకుంట టన్నెల్ నిర్మాణంపై గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్ణయం తీసుకుని కేవలం రెండు సంవత్సరాల్లో టన్నెల్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి రాత్రింబవళ్లు పని చేసి ఈ సీజన్‌లోనే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజీవ్ కాలువ స్టెబిలైజేషన్ ద్వారా ఇప్పటికే సుమారు 1.35 లక్షల ఎకరాలకు నీరు అందించామని మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం నాగార్జునసాగర్ జలాలు అందకపోయినా వైరా ఆయకట్టు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాలకు గోదావరి జలాలను మళ్లించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా వేంసూరు, దమ్మపేట మండలాలకు కూడా నీరు అందించే అవకాశముందని అన్నారు .నాలుగో పంప్ హౌస్ పనులు పూర్తి అయితే వచ్చే సంవత్సరం అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు గోదావరి జలాలు అందించవచ్చని తెలిపారు. దీంతో మొత్తం 110 కిలోమీటర్ల మేర కాలువ వ్యవస్థ పూర్తవుతుందని, మెయిన్ కాలువతో పాటు మూడు పంప్ హౌస్‌లను వినియోగించి గోదావరి జలాలను ఉభయ జిల్లాల్లోని 8 నియోజకవర్గాలకు సరఫరా చేసే అవకాశం కలుగుతుందని అన్నారు. పాలేరు ప్రాంతానికి గోదావరి జలాలు చేరాలంటే జూలూరుపాడు టన్నెల్ పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, దానిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అలాగే ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉభయ జిల్లాల్లోని మధ్య తరహా ఇరిగేషన్ ప్రాజెక్టులకు నీరు అందించడమే కాకుండా మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తి చేసి పినపాక నియోజకవర్గంలో 16,500 ఎకరాలకు నీరు అందించే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తేనే ప్రాజెక్ట్‌ను నిర్దేశిత కాలంలో పూర్తి చేసి ఉభయ జిల్లాలను సస్యశ్యామలంగా మార్చగలమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు,ఉభయ జిల్లాల ఇంజనీరింగ్ ఇరిగేషన్ పోలీస్ ఫారెస్ట్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ పాత రోజుల్లోకి..




ఒకప్పుడు పల్లెల్లో చల్లటి మట్టి కుండలో దాచిన అంబలి, అవ్వ ప్రేమతో కలిపిన సద్దన్నం కేవలం ఆకలిని తీర్చడమే కాకుండా.. ప్రాణాలకు రక్షణనిచ్చే సంజీవనిలా ఉండేవి. నేడు జీవనశైలి మారడంతో అవే సంప్రదాయ ఆహారాలు సరికొత్త వ్యాపార రూపం దాల్చుతున్నాయి. ఆత్మీయంగా అందించే రాగి జావ, ఇప్పుడు రోడ్ల పక్కన స్టాళ్లలో గ్లాసుల్లో విక్రయించడం విశేషం. ప్రస్తుతం దుబ్బాకలో రాగి, కొర్రలు వంటి సిరిధాన్యాలతో తయారయ్యే పానీయాలకు విపరీతమైన గిరాకీ కనిపిస్తోంది. ఎఎన3. 2. యజూస్త్రగతంలో కరువు కాలంలో పేదల ఆకలి తీర్చిన అంబలి కేంద్రాలు నేడు "మిల్లెట్ డ్రింక్" కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. సిద్దిపేట, ఉమ్మడి మెదక్ జిల్లా ఉద్యమ కాలంలో అంబలి కేంద్రంలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా ఉండేది. వ్యవసాయ కూలీలకు, నిరుపేదలకు అంబలికేంద్రాల ద్వారా ఆకలి తీర్చేవారు. కమ్యూనిస్టు పార్టీలతోపాటు విప్లవ ఉద్యమపార్టీల అనుబంధ సంస్థలు కూడా దశాబ్దకాలం పాటు అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసీ, నిరుపేదల ఆకలి తీర్చారు. ఒకప్పుడు కరువు కాలాల్లో అంబలి ప్రాణాధారం. తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి అందుబాటులో ఉండే ఈ పానీయం ఆకలి తీర్చడంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు మళ్లీ వాటికి విపరీతమైన గిరాకీ పెరగడం విశేషం.వేగవంతమైన జీవనశైలి వల్ల తలెత్తుతున్న మధుమేహం, బీపీ, ఊబకాయం వంటి సమస్యల నేపథ్యంలో ప్రజలు మళ్లీ పాత పద్ధతుల వైపు మళ్లుతున్నారు. సద్దన్నంలోని ప్రోబయోటిక్స్, రాగి జావలోని కాల్షియం, ఐరన్, కొర్రల జావలో ఉండే అధిక పీచు పదార్థం (ఫైబర్) ఆరోగ్యానికి రక్షణ కవచాలుగా మారుతున్నాయి. రాగి అంబలి నిజంగా ఒక సంపూర్ణ పౌష్టికాహారం. ఇందులో కాల్షియం అధికంగా ఉండటం వల్ల ఎముకల బలాన్ని పెంచుతుంది. ఐరన్ సమృద్ధిగా ఉండటం వల్ల రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ సులభమవుతుంది. తక్కువ పెట్టుబడితో ప్రారంభించగల ఈ మిల్లెట్ స్టాళ్లు గ్రామీణ యువతకు, మహిళలకు మెరుగైన ఉపాధిని అందిస్తున్నాయి. టిఫిన్ సెంటర్ల కంటే తక్కువ ఖర్చుతో, పోషకాలతో కూడిన ఆహారం లభిస్తుండటంతో చాలామంది వీటి వైపు మొగ్గు చూపుతున్నారు. కాలం మారినా ఆహార విలువల ప్రాముఖ్యత మారదని.. సంప్రదాయం వ్యాపారంగా మారినా అది ప్రజారోగ్యానికి మేలు చేకూర్చడం సానుకూల పరిణామమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా..



పుచ్చకాయ. వేసవిలో పుచ్చకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పుచ్చకాయలో సుమారు 90% నీరు ఉంటుంది. ఇది వేసవిలో డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుంది. మధుమేహం ఉన్న వారు దీనిని తినడానికి భయపడుతుంటారు. పుచ్చకాయలోని తీపి వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతా యని ఆందోళన చెందుతారు. డయాబెటిస్ ఉన్న రోగులు పుచ్చకాయ తినవచ్చా అనే విషయంలో చాలా మందిలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. దీనిపై వైద్య నిపుణులు స్పష్టత ఇస్తున్నారు.

పుచ్చకాయలోని గుణాలు శరీర వేడిని తగ్గించి, ఎండల నుండి ఉపశమనం కలిగిస్తాయి. ఇది అలసటను తగ్గించి, శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ఇందులో విటమిన్ ఎ, సి, పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పుచ్చకాయ ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, కిడ్నీ సమస్యలు ఉన్నవారు లేదా అలర్జీ ఉన్నవారు వైద్యుల సలహా మేరకు తీసుకోవడం మంచిది. రోజుకు 100 నుండి 150 గ్రాముల పుచ్చకాయ ముక్కలను మించి తీసుకోకూడదు. పుచ్చకాయను జ్యూస్ చేస్తే అందులోని ఫైబర్ పోతుంది, దీనివల్ల షుగర్ లెవల్స్ వెంటనే పెరుగుతాయి. అందుకే ముక్కలుగానే తినాలి. పుచ్చకాయ ముక్కలను బాదం, వాల్‌నట్స్ లేదా ఇతర హెల్తీ ఫ్యాట్స్ ఉన్న ఆహారంతో కలిపి తీసుకుంటే చక్కెర గ్రహించే ప్రక్రియ నెమ్మదిస్తుంది. అలాగే తినే టైమ్ కూడా ముఖ్యమే. ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలో తీసుకోవడం మంచిది. రాత్రి పూట పండ్లు తినడం మధుమేహ బాధితులకు మంచిది కాదు.

పరిమితి మించకుండా తీసుకుంటేనే ప్రయోజనాలునిపుణుల ప్రకారం సరైన పరిమాణంలో తీసుకుంటే పుచ్చకాయ శరీరానికి హైడ్రేషన్ అందిస్తూ కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఇస్తుంది. అయితే.. దీనిని ఎలా, ఎంత పరిమాణంలో తినాలి అనే విషయం తెలుసుకోవడం చాలా ముఖ్యం. పుచ్చకాయ గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉన్నప్ప టికీ, గ్లైసెమిక్ లోడ్ తక్కువగా ఉంటుంది. మధుమేహం ఉన్నవారు పుచ్చకాయను మితంగా (చిన్న కప్పు పరిమాణంలో) తినవచ్చు. అయితే పుచ్చకాయ రసం తాగడం మంచిది కాదు, ఎందుకంటే అది రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచవచ్చు. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీన్ని మితంగా తీసుకోవడం మంచిది. అవసరమైతే వైద్యుడి సలహా తీసుకోవడం ఉత్తమం. వేసవిలో పుచ్చకాయ తీసుకోవటం ద్వారా ఉన్న ప్రయోజనాలు అందిరికీ తెలిసినవే. అయితే... షుగరు.. ఇతర వ్యాధి గ్రస్తులు మాత్రం పరిమితంగా తీసుకోవటం ద్వారానే ప్రయోజనాలు అందుకుంటారని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## సింగరేణి సంస్థ ఉద్యోగుల ఆరోగ్య భద్రతపై అవగాహన





**కొత్తగూడెం సింగరేణి :** కొత్తగూడెం ఏరియాలోని పీవీ కె నెంబర్.5 ఇంక్లైన్ మైన్‌లో సింగరేణి సంస్థ ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడింది. 1వ షిఫ్ట్ 2వ షిఫ్ట్‌లలో హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మెయిన్ హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత ఉద్యోగులకు ఎండాకాలంలో సంభవించే హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్ వంటి సమస్యల గురించి వివరించి, వాటి నివారణకు తగిన జాగ్రత్తలను సూచించారు. తగినంత నీరు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, సూర్యరశ్మి నుండి రక్షణ పొందడం వంటి ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఉద్యోగులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగుల్లో ఆరోగ్యంపై అవగాహన మరింత పెరిగింది. ఉద్యోగులు ఈ సూచనలను పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అధికారులు సూచించారు. సింగరేణి సంస్థ ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెయిన్ హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత తో పాటు మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్, ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ భూక్యా రమేష్, ఐ ఎన్ టి యు సీ పిట్ సెక్రెటరీ చిలక రాజయ్య ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడిలో దొంగతనం చేసిన దొంగ అరెస్ట్

- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి ఆదినారాయణ
- టూ టౌన్ సీఐ ప్రతాప్ ఎస్సై కిషోర్ ని అభినందించిన డి ఎస్ పి




**చుంచుపల్లి :** 20 ఏప్రిల్ 2026న అర్ధరాత్రి పోచమ్మ గుడిలో దొంగతనం కేసులో దొంగను అరెస్టు చేసి ప్రెస్ మీట్ నిర్వహించిన కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ టూ టౌన్ సిఐ ప్రతాప్. సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ పోచమ్మ గుడిలో హుండీనీ పగలగొట్టి అందులోనే 300 రూపాయలు అమ్మవారి త్రిశూలం దొంగలించుకొని వెళ్లగా అట్టి విషయంలో కొత్తగూడెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడినది అదే రోజు అర్ధరాత్రి రామవరం పునందాసు గడ్డలో భూక్య లావణ్య కిరాణా షాపు నందు దొంగతనం జరిగి కొన్ని మద్యం బాటిళ్లు, 4000 రూపాయలు నగదు దొంగిలించి పడగా అట్టి విషయమై కేసు నమోదు చేయబడినది. అట్టి విషయమై కొత్తగూడెం టు టౌన్ సిఐ ప్రతాప్ తన సిబ్బందితో పెట్రోలింగ్ చేయుచుండగా పాలిటెక్నిక్ కాలేజ్ సమీపంలో గతంలో పలు నేరాలకు పాల్పడిన మర్రిగూడెం గ్రామానికి చెందిన మడివి భద్రయ్య తండ్రి సింగయ్య అను వ్యక్తి అనుమానంతో ఒక సంచి తో తిరుగుతుండగా అట్టి వ్యక్తిని పట్టు కొని విచారించగా అతను పోచమ్మ గుడిలో జరిగిన దొంగతనం నేనే చేశానని అందులోని హుండీని పగలగొట్టి అందులో వున్న 300 రూపాయలు దొంగిలించినానని, ఇంకా ఏమైనా దొరుకుతాయని వెతుకుతుండగా అమ్మవారి చేతిలో ఉన్న త్రిశూలం కనపడగా త్రిశూలం గట్టిగా లాగగా అమ్మవారి చేయి విరిగినది త్రిశూలం దొంగిలించినానని అంతకుముందు రామవరం లోనీ వనందాసు గడ్డలో చిట్టి రామవరం వెళ్లే దారిలో ఉన్న కిరాణం షాపులో దొంగతనం చేసి మద్యం బాటిల్లు, 4000 రూపాయలు నగదును దొంగతనం చేశానని నేరం ఒప్పుకున్నాడు. అట్టి వ్యక్తి మద్యం బాటిలను కొన్ని అమ్ముకోగా, అతని వద్ద 13 కోటర్ బాటిల్స్, 300 రూపాయల నగదు దొరకదా పంచుల సమక్షంలో కొత్తగూడెం టూ టౌన్ సిఐ పంచనామ ద్వారా స్వాధీన పరుచుకొని సదరు ముద్దాయి మడివి భద్రయ్యను అదుపులోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం పంపించడం జరుగుతుందని కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ తెలియ చేసినారు.

## సమ్మర్ స్పెషల్ లస్సీ.. ఇలా చేస్తే చిటికెలో రెడీ..!



ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. దాంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండల కారణంగా చాలామంది ఆహారపు అలవాట్లను పూర్తిగా మార్చేశారు. ఫ్రైలు, నాన్ వెజ్ ఐటెమ్స్ ను పక్కన పెట్టేస్తున్నారు. సూప్ లు, జ్యూస్ లు తయారు చేసుకుని వాటిని లాగిం చేస్తున్నారు. అయితే లస్సీ అనగానే అందరికీ నోరూరుతుంది. లస్సీ ఎక్కువగా బయటే దొరుకుతుంది. కానీ లస్సీని ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోవచ్చు. రోడ్ సైడ్ ఉన్న టేస్ట్ కు ఏమాత్రం తగ్గకుండా లస్సీ టేస్టు ఉంటుంది. మరి తక్కువ పదార్థాలతో సూపర్ టేస్టీగా ఉండే లస్సీని ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? ఇక్కడ చూద్దాం..లస్సీ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. పెరుగు ఒక కప్పు, చల్లటి నీరు లేదా పాలు అర కప్పు, చక్కెర రెండు టేబుల్ స్పూన్ లు, యాలకుల పొడి చిటికెడు, ఐస్ క్యూబ్స్ ఐదు లేదా ఆరు, డ్రై ఫ్రూట్స్ కొద్దిగా తీసుకోవాలి. ఇప్పుడు సూపర్ టేస్టీ లస్సీ తయారీ విధానం చూస్తే.. ముందుగా పెరుగును తీసుకుని దాన్ని బ్లెండర్ లో వేసి స్మూత్ గా చేసుకోవాలి. ఆ తర్వాత అందులో చక్కెర, యాలకుల పొడి వేసి బ్లెండ్ చేసుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో నీళ్లు లేదా పాలు తగినన్ని పోసి మళ్లీ బ్లెండింగ్ చేసుకోవాలి. ఆ తర్వాత ఇప్పుడు అదే మిశ్రమంలో ఐదు లేదా ఆరు ఐస్ క్యూబ్స్ వేయాలి. బాగా కలపాలి. ఇప్పుడు ఆ మిశ్రమాన్ని గ్లాసులో పోసి డ్రైఫ్రూట్స్ తో మొత్తం గార్నిష్ చేసుకోవాలి. అంతే సూపర్ టేస్టీ లస్సీ రెడీ అయినట్టే..

గురువారం , ఏప్రిల్ 23 , 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# ధోనీ రాకతో సీఎస్‌కే దశ మారుతుందా..?



ఐపీఎల్ 2026 సీజన్ మొదలై అప్పుడే చెన్నై సూపర్ కింగ్స్ 6 మ్యాచ్‌లు ఆడేసింది. కానీ కోట్లాది మంది అభిమానులు ఎదురుచూస్తున్న ఆ ఒక్క రూపం మాత్రం ఇంకా మైదానంలో కనిపించలేదు. తనే.. మన తలా ఎంఎస్ ధోనీ. అయితే, ముంబై ఇండియన్స్‌తో జరగబోయే కీలక పోరుకు ముందు ధోనీ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ ఒకటి బయటకు వచ్చింది. ధోనీ రీఎంట్రీ పై క్లారిటీ వచ్చేసింది. సాధారణంగా అయితే ఎంఎస్ ధోనీ నెట్స్‌లో వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ చేయడం చాలా అరుదు. ఆయన ఎక్కువగా బ్యాటింగ్ లేదా సరదాగా బౌలింగ్ చేస్తూ కనిపిస్తారు. కానీ, ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు ధోనీ వికెట్ కీపింగ్ గ్లోవ్స్ ధరించి ప్రాక్టీస్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ముంబై మాజీ ప్లేయర్ ఆదిత్య తారే దీని మీద స్పందిస్తూ.. "నేను ధోనీని నెట్స్‌లో కీపింగ్ చేయడం ఎప్పుడూ చూడలేదు. ఇది నిజంగా షాకింగ్. బహుశా ఆయన తన మ్యాచ్ ఫిట్‌నెస్‌ను పరీక్షించుకుంటున్నట్లు ఉన్నారు." అని పేర్కొన్నారు. ఇది సీఎస్‌కే శిబిరంలో గుడ్ సిగ్నల్స్ పంపుతోంది. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే ధోనీ కాఫ్ ఇంజూరీ (పిక్క గాయం) బారిన పడ్డారు. దీనివల్ల సీజన్ లో మొదటి 6 మ్యాచ్‌లకు ఆయన దూరమయ్యారు. ధోనీ లేకపోవడం వల్ల చెన్నై జట్టు 6 మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో మాత్రమే గెలిచి, నాలుగింటిలో ఓడిపోయింది. జట్టులో గేమ్ అవేర్‌నెస్ లోపించిందని, క్లిష్ట సమయాల్లో ధోనీ వంటి సీనియర్ అవసరం ఎంతైనా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పుడు ఆయన ప్రాక్టీస్ మొదలుపెట్టడంతో, ఏప్రిల్ 23న ముంబైతో జరిగే మ్యాచ్‌లో ఆయన బరిలోకి దిగడం ఖాయమనిపిస్తోంది. గడిచిన రెండు సీజన్లలో ధోనీ లోయర్ ఆర్డర్ (నంబర్ 7 లేదా 8)లో వచ్చి మెరుపులు మెరిపించారు. 2024 ఐపీఎల్‌లో 161 పరుగులు చేసిన ఆయన, 2025 సీజన్‌లో 14 మ్యాచ్‌లలో 196 పరుగులు సాధించారు. స్ట్రైక్ రేట్ విషయంలో యువకుల కంటే బెటర్ గా ఉండటం ఆయన ప్రత్యేకత. ఈ ఏడాది కూడా అదే దూకుడును కొనసాగించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ముఖ్యంగా ముంబై ఇండియన్స్‌పై ధోనీకి మంచి రికార్డు ఉండటం ప్లస్ పాయింట్.ఐపీఎల్‌లో ముంబై, చెన్నై మ్యాచ్ అంటేనే ఒక ఎల్ క్లాసికో. ఇరు జట్లు చెరో ఐదుసార్లు టైటిల్ గెలిచాయి. ప్రస్తుత పాయింట్ల పట్టికలో చెన్నై వెనుకబడి ఉన్న తరుణంలో, ధోనీ రాక జట్టులో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతుంది. రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలో ధోనీ సలహాలు జట్టుకు కొండంత బలాన్ని ఇస్తాయి. రేపటి మ్యాచ్‌లో ధోనీ టాస్ సమయానికి జట్టులో ఉంటారా లేదా అన్నదే ఇప్పుడు బిలియన్ డాలర్ల ప్రశ్న.

# యువ పేసర్‌కు హగ్ ఇచ్చిన కావ్య మారన్



సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్, ఆ జట్టు యువ పేసర్ ప్రఫుల్ హింగేకు సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ప్రఫుల్ హింగేను కావ్య మారన్ హగ్ చేసుకున్నట్లుగా ఉన్న ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశమైంది. అరంగేట్ర మ్యాచ్‌లోనే ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే ప్రఫుల్ హింగే మూడు వికెట్లు తీసి ఈ ఫీట్ సాధించిన తొలి బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్ కెరీర్ ప్రారంభించిన ప్రఫుల్ హింగే.. 4 వికెట్లతో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో తన రెండో మ్యాచ్‌లో వికెట్ తీయకపోయినా.. ఆఖరి ఓవర్‌లో కట్టడిగా బౌలింగ్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. టీమ్ కాంబినేషన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో గత మ్యాచ్‌కు ప్రఫుల్ హింగే బెంచ్‌కే పరిమితమయ్యాడు. అయితే ఈ యువ పేసర్ ప్రదర్శనకు ఫిదా అయిన కావ్య మారన్.. ఈ కుర్రాడిని హగ్ చేసుకున్నట్లు కొందరు ఆకతాయిలు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఫేక్ వీడియోను సృష్టించారు. ఈ వీడియోలో ప్రఫుల్ హింగేతో పాటు మరో యువ పేసర్ సాకిబ్ హుస్సేన్‌ను కావ్య మారన్ ప్రత్యేకంగా అభినందించినట్లు ఉంది. అయితే ఈ వీడియోను చూస్తేనే ఇది ఏఐతో తయారు చేసిందనే విషయం స్పష్టంగా అర్థమవుతుంది. అయితే ఇది తెలియని కొందరు అభిమానులు నిజమేనని భావించి.. వైరల్ చేస్తున్నారు. 'కుర్రాళ్ల ప్రతిభకు ఫిదా అయిన కావ్య మారన్ వారిని హగ్ చేసుకొని ప్రశంసించింది. ఆమె హగ్‌తో కుర్రాళ్లు సంతోషానికి గురయ్యారు.'

అనే క్యాప్షన్స్ రాసుకొస్తున్నారు. అయితే ఈ వీడియోలో ఎలాంటి నిజం లేదు.కావ్య మారన్ ఎప్పుడూ మైదానంలోకి రారు. ఆటగాళ్లతో కూడా చాలా తక్కువగా మాట్లాడుతారు. ఐపీఎల్ 2024 ఫైనల్ ఓటమి అనంతరం సన్‌రైజర్స్ హైదరాబాద్ డ్రెస్సింగ్ రూమ్‌లోకి కావ్య మారన్ తొలిసారి వచ్చారు. ఓటమి బాధలో ఉన్న ఆటగాళ్లను ఓదార్చారు. అంతే తప్పా ఎప్పుడూ ఆమె మైదానంలో అడుగుపెట్టలేదు. గ్యాలరీలోనే సందడి చేసి అక్కడి నుంచే వెళ్లిపోతారు. కావ్యమారన్‌పై డీప్ ఫేక్ వీడియోలు సృష్టించడం ఇదే తొలిసారి కాదు. గతంలో జై షా, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్‌లతో సన్నిహితంగా ఉన్నట్లు ఫేక్ వీడియోలను సృష్టించి వైరల్ చేశారు.

# సోదరుడితో విభేదాలపై క్రునాల్ రియాక్షన్



ఐపీఎల్‌లో పాండ్య బ్రదర్స్ (క్రునాల్- హార్దిక్) సందడి అంతా ఇంతా కాదు. ఈ సోదరులు ఇద్దరు తమ ప్రదర్శనతో ఈ లీగ్‌లో ఉత్తమ ప్లేయర్లుగా ఎదిగారు. కెరీర్ తొలినాళ్లలో ఈ ఇద్దరూ ముంబయి ఇండియన్స్‌కే ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత ఒక్కరు ఒక్కో టీమ్‌కు ఆడుతున్నారు. అయితే ప్రత్యర్థులుగా బరిలోకి దిగినప్పటికీ పాండ్య బ్రదర్స్ స్పోర్ట్స్ స్పిరిట్ మెచ్చుకునేలా ఉంటుంది. మైదానం బయట కూడా వీళ్లద్దరూ ఇంకా ప్రేమగా ఉండేవారు. అయితే ఈ ఇద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు ఇటీవల ప్రచారం సాగుతోంది. మరోవైపు, కొంతకాలంగా ఈ ఇద్దరూ మునుపటిలా క్లోజ్‌గా కూడా ఉండడం లేదు. కొన్ని నెలలుగా ఒకే ఫ్రేమ్‌లో పాండ్య బ్రదర్స్ అసలు కనిపించింది లేదు. కనీసం సోషల్ మీడియాలోనైనా ఒకరినొకరు పలకరించుకున్నదీ లేదు. అయితే రీసెంట్‌గా ముంబయి ఇండియన్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో క్రునాల్ ఆర్సీబీకి, హార్దిక్ ముంబయికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఈ ఇద్దరు ఎదురుపడ్డప్పుడు మాట్లాడుకుంటారేమో అని అభిమానులు ఎదురుచూశారు. కెమెరాలు కూడా వీళ్లిద్దర్నీ ఫోకస్ చేశాయి. కానీ మ్యాచ్ సందర్భంగా ఎదురుపడినప్పటికీ పాండ్య బ్రదర్ ఒకరితో ఒకరు మాట్లాడుకోలేదు. దీంతో అన్నదమ్ముళ్ల మధ్య విభేదాలు నిజమేనని అంతా అనుకుంటున్నారు! అయితే తమ సోదరుల మధ్య అంతా సవ్యంగా లేదన్న వార్తలపై క్రునాల్ స్పష్టతనిచ్చాడు. తాజాగా అతడు ఆర్సీబీ ఇన్‌సైడర్స్ మిస్టర్ నాగ్స్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో 'గతేడాది నువ్వు నా షోకు రాలేదు. అప్పుడు నేను ఫోన్ చేస్తే నువ్వు ఫ్యామిలో బిజీగా ఉన్నానని చెప్పావు. అంటే ఆర్సీబీ నీ ఫ్యామిలీ కాదా' అని అడిగాడు. దీనికి క్రునాల్ 'ఆర్సీబీ కూడా నా ఫ్యామిలీనే. నేను చెప్పాను కానీ నువ్వు సరిగ్గా విననట్లు ఉన్నావు. అయితే ఇంట్లో అనేకమంది ఫ్యామిలీ మెంబర్స్ ఉంటారు. కానీ ఒక్కోసారి ఒకరిని మిస్ అవుతాము' అని అన్నాడు. దీనికి నాగ్స్ వెంటనే 'మీ సోదరుడి లాగానే' అని అన్నాడు. దీనికి క్రునాల్ నవ్వేశాడు.ఈ క్రమంలోనే తమ బ్రదర్స్ మధ్య అంతా సవ్యంగానే ఉందా అని క్రునాల్‌ను నాగ్స్ అడిగాడు. "మీ ఇద్దరి మధ్య అంతా బాగానే ఉందా లేదా ఏమైనా గొడవలు జరుగుతున్నాయా" అని అడగ్గా, క్రునాల్ ఒక్కసారిగా నవ్వేశాడు. అప్పుడు హోస్ట్ "కేన్, అండర్‌టేకర్ కూడా కొన్నిసార్లు గొడవ పడతారు అది కామనే" (రెజ్లర్లను ఉద్దేశించి) అని వ్యాఖ్యానించాడు. దీనికి "అంతా బాగానే ఉంది" అని క్రునాల్ నవ్వుతూ బదులిచ్చాడు. దీంతో అన్నదమ్ముళ్ల మధ్య గొడవలు అన్న ప్రచారానికి ఫుల్ స్టాప్ పడినట్లే అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# ఇషాన్ కిషన్‌నే కెప్టెన్‌గా కొనసాగించాలి

## టీమిండియా మాజీ క్రికెటర్లు హర్భజన్ సింగ్



పాట్ కమిన్స్ వచ్చినా ఇషాన్ కిషన్‌నే కెప్టెన్‌గా కొనసాగించాలని సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్‌కు టీమిండియా మాజీ క్రికెటర్లు హర్భజన్ సింగ్, సంజయ్ బంగర్ సూచించారు. ఇషాన్ సారథ్యంలో జట్టు అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తుందని, ఆ మూమెంటమ్‌ను దెబ్బతీయవద్దని కోరారు. వెన్ను గాయంతో పాట్ కమిన్స్ ఐపీఎల్ ఫస్టాఫ్ మ్యాచ్‌లకు దూరమైన సంగతి తెలిసిందే. గాయం నుంచి కోలుకున్న కమిన్స్.. జట్టుతో కలిసాడు. శనివారం రాజస్థాన్ రాయల్స్‌తో జైపూర్ వేదికగా జరిగే తమ తదుపరి మ్యాచ్‌తో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. కమిన్స్ రాకతో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్సీ మార్పు జరుగుతుందా లేదా అనే సస్పెన్స్ నెలకొంది. ఈ వ్యవహారంపై జియో హాట్‌స్టార్ షోలో హర్భజన్ సింగ్, టీమిండియా మాజీ కోచ్ సంజయ్ బంగర్ మాట్లాడారు. ఈ ఇద్దరూ ఇషన్ కిషన్‌నే సారథిగా కొనసాగించాలని సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్‌కు సూచించారు. 'పాట్ కమిన్స్ తిరిగి వచ్చినా సరే.. ఇషాన్ కిషనే సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా కొనసాగించాలి. ఈ నిర్ణయం చర్చనీయాంశం కావచ్చు. కానీ జట్టు ఒక యువ నాయకుడికి మద్దతు ఇచ్చినప్పుడు.. అతనితోనే ముందుకు సాగాలి.బౌలర్లు, ఇతర ఆటగాళ్లు ఇషాన్ కిషన్‌తో మంచి సమన్వయాన్ని పెంచుకున్నాడు. ఇషాన్ కిషన్‌ను కెప్టెన్‌గా కొనసాగించడం వల్ల సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రయోజనం చేకూరుతుంది.'అని హర్భజన్ సింగ్ అభిప్రాయపడ్డాడు.కెప్టెన్ ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడని, కమిన్స్ రాకతో అతన్ని పక్కనపెడితే టీమ్ మూమెంటమ్ దెబ్బతింటుందని సంజయ్ బంగర్ హెచ్చరించాడు. 'సారథిగా ఇషాన్ కిషన్ తన బౌలర్లను సమర్థవంతంగా ఉపయోగించకుంటున్నాడు. ఏ బ్యాటర్ మీద ఏ బౌలర్‌ను ఉపయోగించాలనే విషయంలో అతనికి స్పష్టమైన అవగాహన ఉంది. ఇది అతను ఆటను ఎంత బాగా నియంత్రిస్తున్నాడో చెప్పడానికి ఒక నిదర్శనం.తీవ్ర ఒత్తిడిలో కూడా ఇషాన్ కిషన్ ఎలాంటి గందరగోళానికి గురికాకుండా.. తొందరపడకుండా మైదానంలో సరైన నిర్ణయాలు తీసుకుంటున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో స్పిన్నర్లను ఉపయోగించిన తీరు అద్భుతం. పాట్ కమిన్స్ ఇప్పుడిప్పుడే గాయం నుంచి కోలుకున్నాడు. అతను ఏ మేరకు రాణిస్తాడో చెప్పలేం. సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ కూడా ఇషాన్ కిషన్‌నే కొనసాగించాలనే యోచనలో ఉండవచ్చు.'అని సంజయ్ బంగర్ అభిప్రాయపడ్డాడు. మెజార్టీ అభిమానులు కూడా ఇషాన్ కిషన్‌నే కెప్టెన్‌గా కొనసాగించాలని కోరుకుంటున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ జోరు మీద ఉంది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో గెలిచి పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానంలో కొనసాగుతోంది.

# దిల్షాన్ మదుశంక ఐపీఎల్ అరంగేట్రం



సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతూ దిల్షాన్ మదుశంక మంగళవారం (ఏప్రిల్ 21న) ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. అతను తన దేశం శ్రీలంకకు చెందిన పథుమ్ నిస్సంకను అవుట్ చేయడం ద్వారా తన మొదటి ×ఐపీఎల్ వికెట్‌ను సాధించాడు. మదుశంక 4 ఓవర్లలో 36 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీశాడు. 2023లో భారత్‌తో జరిగిన ఒక మ్యాచ్‌లో ఏకంగా 5 వికెట్లు పడగొట్టాడు. అందులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వికెట్లు కూడా ఉన్నాయి.దిల్షాన్ మదుశంకను సన్‌రైజర్స్ హైదరాబాద్ నేరుగా వేలంలో కొనుగోలు చేయలేదు. కానీ అతను రీప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా జట్టులోకి వచ్చాడు. విదేశీ ఆటగాడు బ్రైడన్ కార్స్ స్థానంలో రూ. 75 లక్షల మొత్తంతో మదుశంక సన్‌రైజర్స్ లో చేరాడు. అంతకుముందు అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన కారణంగా ముంబై ఇండియన్స్ గతంలో కొనుగోలు చేసింది. 2024లో ముంబై మదుశంకను రూ. 4.60 కోట్లకు కొనుగోలు చేసింది. గాయం కారణంగా మదుశంక ఆ ఏడాది ఐపీఎల్ అరంగేట్రం చేయకుండానే తప్పుకున్నాడు. దిల్షాన్ మదుశంక ( 2000 జనవరి 18న శ్రీలంకలోని హంబన్‌తోట నగరంలో జన్మించాడు. లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ అయిన మదుశంక శ్రీలంక జట్టు తరపున 2022లో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. మదుశంక 2022లో తన మొదటి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ సైతం ఆడాడు. 2023 జనవరి 10న వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం లభించింది. అతని మొదటి మ్యాచ్ టీమ్ ఇండియాతో జరిగింది. ఇందులో ఒక వికెట్ తీశాడు. అయితే ఇప్పటి వరకు మదుశంక అత్యుత్తమ స్పెల్ భారత్‌పైనే నమోదైంది. లంక పేసర్ దిల్షాన్ మదుశంక 28 వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఒకసారి ఐదు వికెట్ల ఘనత సాధించాడు. అతని ఈ స్పెల్ భారత్‌తోనే టీమిండియాపై జరిగింది. 2023 నవంబర్ 2న వాంఖడేలో జరిగిన ఈ మ్యాచ్‌లో లంక పేసర్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ తో పాటు శ్రేయస్ అయ్యర్ వంటి దిగ్గజ బ్యాటర్లను అవుట్ చేసి 5 వికెట్ల హాల్ సాధించాడు. ఈ ఐదుగురు మ్యాచ్ విన్నర్లు కావడంతో మదుశంకతో మంచి గుర్తింపు లభించింది. మదుశంక తన కెరీర్‌లో లంక తరపున 1 టెస్ట్, 28 వన్డేలు, 19 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. వన్డేల్లో 50 వికెట్లు, టీ20ల్లో 20 వికెట్లు పడగొట్టాడు.

# నికోలస్ పూరన్ ఎంపికకు అనుభవమే ప్రధాన కారణం

## లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్

పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నా.. నికోలస్ పూరన్‌ను ఆడించడానికి అతని అనుభవమే ప్రధాన కారణమని లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ తెలిపాడు. వరుస వైఫల్యాల నేపథ్యంలో తుది జట్టులో మార్పులు చేసినా నికోలస్ పూరన్‌ను పక్కన పెట్టలేమని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచిన లక్నో సూపర్ జెయింట్స్ బౌలింగ్ ఎంచుకుంది.పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని రిషభ్ పంత్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. గతం గురించి పట్టించుకోకుండా ప్రస్తుత మ్యాచ్‌పైనే ఫోకస్ పెట్టాలనుకుంటున్నాం. ముందుగా బౌలింగ్ చేసి రాజస్థాన్‌ను ఒత్తిడిలోకి నెట్టాలని అనుకుంటున్నాం.లక్నోలో పిచ్ కండిషన్స్ సవాల్‌గా ఉన్నాయి.

ఈ ఛాలెంజ్‌ను మేం ఇష్టపడుతున్నాం. మా సొంతగడ్డపై ఎలా ఆడాలో మేం ఒక మార్గాన్ని కనుగొంటాం. వరుస వైఫల్యాల నేపథ్యంలో తుది జట్టులో స్వల్ప మార్పులు చేశాం. జట్టు స్థిరత్వం దెబ్బతినకుండా ఈ మార్పులు చేశాం. మా బౌలింగ్ విభాగంలో రెండు మార్పులు జరిగాయి.. సిద్ధార్థ్ స్థానంలో దిగ్వేష్ రతి, ఆవేష్ స్థానంలో మయాంక్ యాదవ్ జట్టులోకి వచ్చారు. నికోలస్ పూరన్‌ను తుది జట్టు నుంచి తప్పించలేం.

# మెగాస్టార్‌కు పెళ్లి పత్రిక అందజేసిన సాయి శ్రీనివాస్



టాలీవుడ్ యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నారు. గత కొంతకాలంగా ఆయన పెళ్లిపై వస్తున్న వార్తలకు తెరదించుతూ, వివాహ వేడుకలకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో పెళ్లి శుభలేఖను మెగాస్టార్ చిరంజీవికి అందజేసి, ఆయన ఆశీస్సులు అందుకున్నారు.ఇవాళ సాయి శ్రీనివాస్ తన తండ్రి, ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేశ్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి చిరంజీవి నివాసానికి వెళ్లారు. తమ కుటుంబ వేడుకకు తప్పకుండా హాజరు కావాలని మెగాస్టార్‌ను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిరంజీవి కాబోయే వరుడు సాయి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. ఈ ఆత్మీయ కలయికకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.అభిమానులు, నెటిజన్లు `#SreenivasaKavyanam` అనే హ్యాష్‌ట్యాగ్‌తో కొత్త జంటకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ వివాహ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బెల్లంకొండ సురేశ్ భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పెళ్లికి టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరుకానున్నారని సమాచారం.

# టాలీవుడ్‌లో క్రేజీ కాంబినేషన్... బాలకృష్ణ-కొరటాల శివ చిత్రం!



నందమూరి బాలకృష్ణ తన జోరును కొనసాగిస్తున్నారు. వరుస విజయాలతో ఫుల్ ఫామ్‌లో ఉన్న ఆయన, తన తదుపరి చిత్రానికి సంబంధించి ఓ క్రేజీ కాంబినేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న బాలకృష్ణ, ఆ తర్వాత సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ కొరటాల శివతో పనిచేయబోతున్నారు. ఈ వార్త ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

సినీ వర్గాల నుంచి అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం బాలకృష్ణ తదుపరి చిత్రం కొరటాల శివ దర్శకత్వంలో ఖరారైంది. నిజానికి ఈ ప్రాజెక్ట్ కోసం వివేక్ ఆత్రేయ, విజయ్ కనకమేడల వంటి యువ దర్శకుల పేర్లు పరిశీలనకు వచ్చినప్పటికీ, కొరటాల శివ వినిపించిన కథాంశానికి బాలయ్య పూర్తిస్థాయిలో కనెక్ట్ అయినట్లు తెలుస్తోంది. ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మించనుండగా, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.'అఖండ'తో మొదలుపెట్టి 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి' వంటి చిత్రాలతో హ్యాట్రిక్ విజయాలు అందుకున్న బాలయ్య, అరవై ఏళ్లు దాటినా కుర్ర హీరోలకు దీటుగా సినిమాలు చేస్తున్నారు. మరోవైపు కొరటాల శివ తనదైన ప్రత్యేక శైలితో ఇండస్ట్రీలో నిలిచారు. 'మిర్చి', 'శ్రీమంతుడు', 'జనతా గ్యారేజ్' వంటి బ్లాక్‌బస్టర్లతో కమర్షియల్ హంగులతో పాటు బలమైన సందేశాన్ని ఇవ్వడంలో ఆయన దిట్ట. 'ఆచార్య'తో కాస్త తడబడ్డా, 'దేవర' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా భారీ విజయాన్ని నమోదు చేసి తన సత్తాను మరోసారి నిరూపించుకున్నారు. మాస్ పల్స్ తెలిసిన బాలకృష్ణ ఇమేజ్‌కి, హీరోను పవర్‌ఫుల్‌గా చూపిస్తూనే కథలో సందేశాన్ని మిళితం చేసే కొరటాల మార్క్ తోడైతే బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ పవర్‌ఫుల్ కాంబినేషన్‌పై ట్రేడ్ వర్గాల్లో సైతం భారీ అంచనాలు నెలకొన్నాయి. పక్కా కమర్షియల్ ఫార్మాట్‌లో బాలకృష్ణను కొరటాల ఎలా ప్రెజెంట్ చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.



# పెద్ది మూవీలో శృతి స్పెషల్ డ్యాన్స్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది'కి సంబంధించిన తాజా అప్‌డేట్ టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్ కోసం ప్రముఖ హీరోయిన్ శృతి హాసన్‌ని ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేర్లు వినిపించినా? చివరకు ఈ అవకాశాన్ని శృతి హాసన్ దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ స్పెషల్ సాంగ్ షూటింగ్ త్వరలోనే ప్రారంభమై, తక్కువ సమయంలో పూర్తయ్యేలా చిత్ర యూనిట్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సినిమాకు హైలైట్‌గా నిలిచే ఈ పాటలో శృతి హాసన్ గ్లామర్, స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక శృతి హాసన్‌కు స్పెషల్ సాంగ్స్ కొత్తేమీ కాదు. గతంలోనే రామ్ చరణ్‌తో కలిసి 'ఎవడు' సినిమాలో 'పింపుల్ డింపుల్' పాటలో సందడి చేసిన విషయం తెలిసిందే. అలాగే మహేశ్ బాబు నటించిన 'ఆగడు' సినిమాలో కూడా ఆమె ప్రత్యేక గీతంలో మెరిసి ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు 'పెద్ది'లో మరోసారి స్పెషల్ సాంగ్‌తో రాబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పటికే ఈ సినిమా పై భారీ అంచనాలు ఉండగా? శృతి హాసన్ ఎంట్రీతో మరింత హైప్ పెరిగే అవకాశముంది.ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న 'పెద్ది' సినిమా నుంచి త్వరలోనే ఈ స్పెషల్ సాంగ్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఈ పాట ఎలా ఉండబోతుందో? శృతి హాసన్ ఏ రేంజ్‌లో ఆకట్టుకుంటుందో చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'ఉప్పెన' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం పెద్ది కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె తెలుగులో చేస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఇది ఒకటిగా నిలుస్తోంది.

# దర్శక నిర్మాత త్రిపురనేని చిట్టిబాబు కన్నుమూత



ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు, నటుడు, రాజకీయ విశ్లేషకుడు త్రిపురనేని చిట్టిబాబు (71) కన్నుమూశారు. గుండెపోటుతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన, మంగళవారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచారు. కృష్ణా జిల్లా కాజా గ్రామానికి చెందిన చిట్టిబాబు అసలు పేరు వరప్రసాద్. ఆయన తండ్రి, ప్రముఖ నిర్మాత అయిన త్రిపురనేని మహారథి వారసత్వంగా సినీ రంగంలోకి ప్రవేశించారు. తొలినాళ్లలో ఆత్రేయ, అప్పలాచార్య వంటి దిగ్గజాల వద్ద రచనా విభాగంలో సహాయకుడిగా పనిచేశారు. ఆ తర్వాత 'సంతానం' సినిమాతో దర్శకుడిగా మారారు.చిట్టిబాబు తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో బహుముఖ ప్రజ్ఞ కనబరిచారు. 12 చిత్రాలకు దర్శకత్వం వహించగా, 49 సినిమాలకు కో-డైరెక్టర్‌గా వ్యవహరించారు. అంతేగాక సుమారు 30కి పైగా చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హాస్యనటుడిగా ప్రేక్షకులను మెప్పించారు. నిర్మాతగానూ పలు చిత్రాలను నిర్మించారు. దివంగత నటి సౌందర్యను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసింది చిట్టిబాబే కావడం విశేషం. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త గృహంలోకి బన్నీ?

## జూబ్లీహిల్స్‌లో ఖరీదైన ఇంటి నిర్మాణం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో తన క్రేజ్‌ను రోజు రోజుకు పెంచుకుంటూ, సంపాదనలోనూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. 'పుష్ప' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన, సినిమాల ద్వారా మాత్రమే కాకుండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, భారీ రెమ్యునరేషన్లతో టాలీవుడ్‌లో అత్యధిక ఆదాయం పొందుతున్న నటులలో ఒకరిగా నిలిచారు. ఈ విజయాలకి తగ్గట్టుగానే ఆయన జీవనశైలిని కూడా విలాసవంతంగా తీర్చిదిద్దుకుంటున్నారు. ఇప్పటికే సినీ రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలో కూడా అడుగుపెట్టిన బన్నీ, 'అల్లు స్టూడియోస్' నిర్మాణంతో తన విజన్‌ను చూపించారు. ఇప్పుడు అదే స్థాయిలో తన వ్యక్తిగత జీవితంలో కూడా ఓ భారీ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన జూబ్లీహిల్స్‌లో ఆయన నిర్మిస్తున్న కొత్త మేన్షన్ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లగ్జరీ హౌస్ సుమారు 4 వేల చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మితమవుతోంది. అత్యాధునిక సదుపాయాలు, ప్రీమియం ఇంటీరియర్స్, ప్రత్యేక డిజైన్‌లతో ఈ ఇంటిని అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా ఈ మేన్షన్ నిర్మాణానికి దాదాపు రూ. 80 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇది పూర్తయితే జూబ్లీహిల్స్‌లోనే అత్యంత ఖరీదైన మరియు స్టైలిష్ ఇళ్లలో ఒకటిగా నిలవనుంది. ఈ మేన్షన్ మరో ప్రత్యేకత ఏమిటంటే, ఇది మెగాస్టార్ చిరంజీవి నివాసానికి సమీపంలోనే ఉండటం. సినీ కుటుంబం మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ ఇంటి లొకేషన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రస్తుతం ఈ నిర్మాణం తుదిదశకు చేరుకోగా, ఈ ఏడాది చివర్లో అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేయనున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ నిర్మిస్తున్న ఈ కొత్త మేన్షన్ కేవలం ఒక ఇల్లు మాత్రమే కాదు.. ఆయన సాధించిన విజయాలకు ప్రతీకగా నిలిచే ఒక ల్యాండ్‌మార్క్‌గా మారబోతోందని అభిమానులు భావిస్తున్నారు.



## చిరుతో బాబీ సినిమా

# నెగెటివ్ రోల్‌లో డింపుల్

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'వాల్తేరు వీరయ్య'తో మ్యాజిక్ చేసిన మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి మళ్ళీ చేతులు కలిపారు. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులను ముగించుకుని షూటింగ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, బాలీవుడ్ నటుడు అనురాగ్ కశ్యప్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఇక ఈ సినిమాలో చిరు సరసన ప్రియమణి హీరోయిన్‌గా నటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి తాజాగా వినిపిస్తున్న ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం బోల్డ్ బ్యూటీ డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు సమాచారం. సాధారణంగా డింపుల్ హయాతి అంటే గ్లామర్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్. కానీ బాబీ ఈ సినిమాలో ఆమెను సరికొత్తగా చూపించబోతున్నారట. ఇందులో ఆమె హీరోయిన్ కాదు అని, నెగిటివ్ షేడ్స్ ఉన్న ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుందని తెలుస్తోంది. మెగాస్టార్ వంటి దిగ్గజ నటుడికి ఎదురు నిలిచే పాత్ర కావడంతో డింపుల్ రోల్ చాలా ఇంటెన్సివ్‌గా ఉండబోతోందట. ఈ డిఫరెంట్ కాస్టింగ్ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని ఫిలిం నగర్ వర్గాలు భావిస్తున్నాయి. కమెగాస్టార్ ఒక సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారని, బాబీ ఈ పాత్రను చాలా స్టైలిష్‌గా డిజైన్ చేశారని టాక్.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888